
సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
గురువారం 16 అక్టోబర్ 2025 పేజీలు 13



# బహిరంగ ప్రదేశాల్లో విద్యుత్ నియంత్రికలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలో బహిరంగ ప్రదేశాలలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో అవి కాస్త ప్రమాదకరంగా మారింది. పట్టణంలోని గృహాలు, దుకాణాలు ఇతరాత్రాలకు విద్యుత్ సదుపాయం కల్పించే ఉద్దేశంతో రెస్కో పట్టణంలోని జనావాసాలు ఎక్కువగా ఉన్న ప్రదేశాల లో ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశారు. ఇది కాస్త ప్రమాదకరంగా మారింది. కుప్పం పట్టణంలో ఒకప్పటిలా కాకుండా ఈ మధ్య జనసంచారం ఎక్కువైంది. రాష్ట్ర ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబునాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో తన సొంత నియోజకవర్గం కుప్పం పట్టణంలో జనాలు రాకపోకలు అధికమయ్యాయి. కార్యాలయాలు, పరిశ్రమలు ఎక్కువ కావడంతో రోజురోజుకు పట్టణానికి జనతాకిడి పెరుగుతూనే ఉంది. కానీ దశాబ్దాల క్రితం బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రస్తుతం ప్రమాద కరంగా మారింది. ప్రధాన రహదారులలో కొంత మంది చిరు వ్యాపారులు ట్రాన్స్ఫార్మర్ల కింద దుకాణాలు ఏర్పాటు చేసుకొని కొనసాగుతున్నారు. కనీసం ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ కంచె కుడా ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదకరంగా మారాయి.

మిగతా 5లో..

ట్రాన్స్ఫార్మర్ల కిందే వెలుస్తున్న దుకాణాలు
ప్రమాదం జరిగితే ఎవరిది.. బాధ్యత ?





# అంతర్జాతీయ ఇంటర్నెట్ గేట్‌వేగా ఏపీ

## - విశాఖ కేంద్రంగా గూగుల్ సేవలు

5లో..

- వికసిత్ భారత్ దిశగా అడుగులు
- ఆవిష్కరణల రారాజు ఏపీ సీఎం చంద్రబాబు
- ఏఐ హబ్ సాధకులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్
- దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తున్న గూగుల్ సంస్థ రాష్ట్రానికి రాక
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

ఏపీ గూగుల్ మధ్య ఒప్పందం చారిత్రాత్మకమైనదన్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు



# మహిళల అభివృద్దే....రాష్ట్రాభివృద్ధి

- సూపర్ సిక్స్‌తో సంక్షేమం.. సూపర్ జీఎస్టీతో ధరల తగ్గింపు
- డబుల్ ఇంజన్ సర్కార్.. ప్రజలకు డబుల్ వరాలు
- కూటమి ప్రభుత్వం మహిళాభివృద్ధికి కట్టుబడి ఉంది
- సంక్షేమ పథకాలన్నీ మహిళల కోసమే..
- స్థానిక సంస్థల్లో మహిళలకు సగం స్థానాలు
- కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి
- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపు
- గుడిపాలలో అట్టహాసంగా సూపర్ హిట్ విజయోత్సవ బహిరంగ సభ

4లో..

205 జాతీయ రహదారులు భూసేకరణ, నిర్మాణ పనులను

# వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్

మిగతా 2లో..



మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం
చోద్యం చూస్తున్న అధికారులు




# అంతా.. మాఇష్టం..

రేషన్ బియ్యం కొంటాం.. అమ్ముతాం.. పట్టుకోండి చూద్దాం..

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజక వర్గంలోని అన్ని మండలాలలోని రేషన్ డీలర్లు రేషన్ మాఫియాకు అండగా ఉంటూ ప్రభుత్వం నుంచి పేదలకు ఇచ్చే రేషన్ బియ్యంతో మూడు పువ్వులు ఆరుకాయలుగా వ్యాపారం చేస్తున్నారు. గతంలో రేషన్ నుంచి లబ్ది దారులు తమ కుటుంబానికి వచ్చే రేషన్ బియ్యం ను తీసుకుని ఆ బియ్యాన్ని కిలో 12 రూ రేషన్ బియ్యం వ్యాపారస్తులకు అమ్మె వారు. గతంలో అయితే పద్దతి మార్చుకున్న అక్రమ వ్యాపారస్తులు రేషన్ షాపు డీలర్లతో అక్రమ సంబంధం ఏర్పర్చుకొన్నారు. మీకు పెట్టు బడి క్రింద కొంత నగదును డీలర్లకు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో రేషన్ షాపు డీలర్లు రంగంలోకి పేదల నుంచి కిలో 15 రూ చొప్పున కొని వ్యాపారస్తులకు కిలో 18 రూ చొప్పున కొని పేదల కడుపు కొడుతున్న రేషన్ డీలర్ల పై సంబందిత అధికారులు కన్నెత్తి చూడక పోవడంతో ఇటు వ్యాపారస్తులు

మిగతా 2లో..

# అంతా ' మా ఇష్టం..

మొదటిపేజీ తరువాయి

అటు డీలర్లకు అడ్డు అదుపే లేకుండ పోతుందని ప్రజలు వాపోతున్నారు. దీంతో డీలర్లు అంతా మా ఇష్టం రేషన్ బియ్యం కొంటాము అమ్ముతాము పట్టు కోండి చూద్దాం అంటూ తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఇంత జరుగుతున్నప్పటికి ఇటు రెవిన్యూ అధికారులు గాని అటు విజిలెన్స్ అధికారులు వీరు చేసే అక్రమ వ్యాపారాలకు అడ్డే లేకుండా పోతుందన్న వాదనలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. ఇక పోతే అక్రమ రేషన్ బియ్యం వ్యాపారస్తులకు అధికారుల అండ దండలు మెండుగా ఉన్నాయన్న ఆరోపణలు కూడ వినిపిస్తున్నాయి. ఇక నైనా సంబందిత అధికారులు ఇటు రేషన్ షాపు డీలర్ల వైపు అదే విధంగా అక్రమ రేషన్ బియ్యం వ్యాపారస్తుల వైపు కనీసం ఒక కంటితో నైనా చూసి వీరికి అడ్డు కట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## 205 జాతీయ రహదారులు భూసేకరణ, నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** 205 జాతీయ రహదారులకు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జాతీయ రహదారులకు పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై తిరుపతి, చెన్నై నేషనల్ హైవే పిడిలు, తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్డీఓలు, రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి సంబందిత మండలాల తాసిల్దార్లు తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... 205 జాతీయ రహదారుల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్న మల్లవరం, పుత్తూరు తిరుచానూరు, తూకివాకం, గాజుల మాండ్య, వడమాలపేట మండలాలకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ జాతీయ రహదారులు పి డి లు, రెవెన్యూ అధికారులతో కలిసి జాతీయ రహదారుల పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో నేషనల్ హైవే పిడి చెన్నై రవీంద్రరావు, జిల్లా మైన్స్ అధికారి బాలాజీ నాయక్, తాసిల్దార్ లు, వీఆర్వోలు, జాతీయ రహదారుల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు క్యాన్సర్‌పై అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** జన శిక్షణ సంస్థ టాటా కేర్ ఇన్స్టిట్యూట్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జన శిక్షణ కార్యాలయంలో మహిళలకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టాటా క్యాన్సర్ వైద్యులు డాక్టర్ ఎం మోహన్ రెడ్డి డాక్టర్ బి సుధాకర్ రెడ్డి హాజరై మహిళలకు క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. ఇందులో సుమారు వందమంది మహిళలు పాల్గొని క్యాన్సర్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో అనంత పద్మనాభం, ఏపీవో పాల్గొన్నారు.

## ఎస్వీ వెటర్నరీ అధికారులకు ఘన సన్మానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వి పశువైద్య విశ్వవిద్యాలయం డీన్, డీఎస్ఏలుగా బాధ్యతలు చేపట్టిన అధికారులకు ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఇటీవల శ్రీవెంకటేశ్వర పశువైద్యవిశ్వవిద్యాలయంలో నూతన పశు వైద్యవిశ్వవిద్యాలయం డీన్ గా ప్రొ.ఆర్.వి.సురేష్ కుమార్, విశ్వవిద్యాలయ డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ గా భాధ్యతలు స్వీకరించిన ప్రో.వైకుంఠ రావు లను పరిపాలన భవనంలో వారి కార్యాలయంలో ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్.ఉప్పర. నాగేశ్వరరావు అద్వర్యంలో బుధవారం దుశ్శాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ బీసీ విభాగం అధ్యక్షులు విజయ్, గిరి నాయక్, ముస్తఫా, చిద్విలాస్ పార్థసారథి, ధనుంజయులు, మధు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బత్తుల వాళ్ళంలో వ్యాక్సినేషన్ కార్యక్రమం



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం బత్తులవాళ్ళం గ్రామంలో హెల్త్ సూపర్వైజర్ పవన్ కుమారి ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగింది. గ్రామంలోని తల్లిదండ్రులందరినీ ఉద్దేశించి హెల్త్ సూపర్వైజర్ మాట్లాడుతూ వ్యాక్సిన్ అంటే మన పిల్లలను అనేక రకాల జబ్బుల నుండి కాపాడే ఒక రక్షణ కవచం. కాబట్టి పుట్టిన పిల్లలకు ఏ వయసులో ఏ టీకాలు వేయించాలో తెలియజేశారు. పై కార్యక్రమంలో ఏఎన్ఎం కవిత,ఎం ఎల్ హెచ్ పి నిఖిల, ఆశ వర్కర్లు వాణి, విజయ పాల్గొన్నారు.

# ప్రజలసమస్యలు సత్వరమే పరిష్కారం కావాలి

**- సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**




**ఓజిలి, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా అందిన సమస్యలు సత్వరమే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామాల్లో ప్రజా సమస్యలు తీర్చేందకే మండలంలోని వివిధ శాఖల అధికారుల సమన్వయంతో, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలిపార. మంగళవారం ఓజలి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. ప్రజా సంక్షేమానికి అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, గృహాల మంజూరు, పింఛన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూవివాదాలు తదితర సమస్యలకు పరిష్కారాన్ని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కి తమ అర్జీలను అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపడుతున్న ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సందర్భంగా మాజీ మండల ప్రధాన కార్యదర్శి కమలాకర్ మండలంలోని అసైన్మెంట్ భూములు కుటుంబ తదనంతరం వారసత్వం వచ్చే విధంగా ఆన్లైన్లో వారసత్వం పేరు మీదుగా వచ్చే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. సమావేశంలో తాసిల్దార్ పద్మావతి, ఎంపీడీవో నారాయణరెడ్డి , ఏపీవో, ఏపీఎం, ఎంఈఓ శైలజా, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్,కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య, కుందం సొసైటీ అధ్యక్షులు పురుషోత్తం రాజు, తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, పాదర్తి ప్రకాష్ నాయుడు, దువ్వూరు పవిత్ర రెడ్డి,ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్ భాషా, మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఎన్.కమలాకర్ , ఉదయ్ కుమార్, ప్రభాకర్ నాయుడు, నాయుడుపేట తెలుగుదేశం సీనియర్ నాయకురాలు బందిలి లక్ష్మి , కోటేశ్వరరావు, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలాం ఆశయాలను నెరవేరుద్దాం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** నేటి విద్యార్థులు మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సిద్ధాంతాలను అనుసరించి వారి కలలను, ఆశయాలను నెరవేర్చుతూ తమ రంగాలలో ప్రతిభ చూపాలని ప్రిన్సిపాల్ డా. టి. నారాయణమ్మ పిలుపునిచ్చారు శ్రీ పద్మావతి డిగ్రీ పీజీ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బుధవారం కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ నారాయణమ్మ హాజరై అధ్యాపకులతో కలిసి కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, శాస్త్రీయ దృక్పథం కలాం విజన్ పట్ల ప్రేరణ కల్పించారు. అనంతరం కలాం జీవితంలో ముఖ్య ఘట్టాలు, శాస్త్ర సాంకేతిక రంగంలో ఆయన చేసిన సేవలు ప్రేరణాత్మక సూక్తులను ప్రతిబింబించే ఫోటో ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ప్రాంతీయ సైన్స్ సెంటర్ నుండి సీనియర్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఎన్.టి. పురుషోత్తం, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డా. సి. ఉమాదేవి, డా.వై.జయశ్రీ, డా.డి. ఉమామహేశ్వరి, డా.జి.లక్ష్మి సంధ్యా, డా.జె. రాధాకృష్ణ, భౌతిక శాస్త్ర విద్యార్థులు పాల్గొన్నారు.

### డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 33 మందికి

## రూ: 3.3లక్షల జరిమానా

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే లక్ష్యంతో తిరుపతి జిల్లా ఎస్పీ యల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదే శాల మేరకు, ట్రాఫిక్ డీఎస్పీ పర్యవేక్షణలో ట్రాఫిక్ పోలీసు బృందాలు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో త్రాగి మత్తులో వాహనాలు నడుపుతున్న 33 మంది వాహనదారులపై కేసులు నమోదు చేయడం జరిగింది. అనంతరం తిరుపతి 3వ అదనపు న్యాయమూర్తి కోర్టులో విచారణ జరిపిన అనంతరం సంధ్యారాణి 33 మందికి తగిన శిక్షలు విధించారు. ప్రతి ఒక్కరిపై రూ.10,000 చొప్పున, మొత్తం రూ.3,30,000 జరిమానా విధించడం జరిగింది.తాగి వాహనం నడపడం ప్రాణాలతో చెలగాటం ఆడటం ఒక్కటే జిల్లా పోలీస్ శాఖ ప్రజల ప్రాణ భద్రత కోసం ఇలాంటి చర్యలను నిరంతరంగా కొనసాగిస్తుందని తెలిపారు.

## అప్పుల బాధ తాళలేక యువకుడు ఆత్మహత్య

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** అప్పుల బాధ తాళలేక యువకుడు వీరేంద్ర (21) ఆత్మహత్య చేసుకున్న సంఘటన రొంపిచెర్ల మండలంలో చోటుచేసుకుంది. వీరేంద్ర అక్క గంగాదేవి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... తాము ఎర్రావారిపాలెం మండలం, యల్లమంద లో నివాసం ఉంటున్నామని అన్నారు. ఆమె తమ్ముడు వీరేంద్ర సంవత్సరం క్రితం రొంపిచెర్ల కు వచ్చి గానుగ చింత గ్రామపంచాయతీ చల్లంపల్లె కు చెందిన బాబు నాయుడు దగ్గర జెసీబీ డ్రైవర్ గా పనిచేసేవాడని అన్నారు. జేసీబీ డ్రైవర్ గా పని చేసుకుంటూ ఉంటున్నాడని తెలిపారు. రొంపిచెర్ల మండలం, బొమ్మయ్య గారి పల్లె గ్రామపంచాయతీలోని హైస్కూల్ వీధిలో, హైస్కూల్ కి ఎదురుగా ఒక ఇంట్లో అద్దెకు ఉంటున్నాడని అన్నారు. అయితే అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకుని మృతి చెంది ఉంటాడని అతని అక్క గంగాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, శవాన్ని పోస్టు మార్టం చేసి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని ఎస్ఐ సుబ్బారెడ్డి తెలిపారు. దీంతో మృతుడి అక్క గంగాదేవి ఆమె స్వగ్రామం ఎల్లమందకు తీసుకువెళ్లి అంత్యక్రియలు చేసుకున్నారు. సంఘటన స్థలంలో ఏఎస్ఐ రమణ రావ్, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, కానిస్టేబుల్ కృష్ణమూర్తి లు ఉన్నారు.

## నాగ పడగలు ఏర్పాటుకు 180 గ్రాముల వెండి సమర్పణ



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలోని శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ దేవస్థానం నందు అమ్మవారికి వెండితో సుమారు 27 కేజీలు, 4 అడుగుల వెడల్పుతో 9 తలల నాగ పడగలు చేయించాలని దైవ సంకల్పం అయినదని తిరుపతి గంగమ్మ దేవస్థానం చైర్మన్ బిఎంకె రవిచంద్రబాబు తెలిపారు.ఆయన మాట్లాడుతూ శ్రీమతి సంతోషమ్మ జయరాం నాయుడు కుప్పం శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థాన డైరెక్టర్ తమ వద్ద ఉన్న 180 గ్రాముల పాత వెండిని అమ్మవారికి సమర్పించారాని తెలిపారు. వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని చైర్మన్ బిఎంకె రవిచంద్రబాబు, ట్రస్ట్ బోర్డు సభ్యులు కోరారు.

## కోటకాడపలి పాంతాల్లో మామిడిచెట్లను ధ్వంసం చేసిన ఏనుగులు

**ఎర్రావారిపాలెం, మేజర్ న్యూస్:** ఎర్రావారిపాలెం మండలం, కోటకాడ పల్లి గ్రామ పంచాయతీ, కోటకాడ పల్లి అటవీ సరిహద్దులో ఏనుగుల సంచారంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమవారం రాత్రి ఏనుగులు సంచరించి రైతుల మామిడి చెట్లు ధ్వంసం చేశాయి. ఈ విషయాన్ని రైతులు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అటవీ అధికారుల సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు నష్టం జరిగిన పొలాలను సందర్శించి పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం కోసం ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిపారు. సుమారు 150 మామిడి చెట్లను ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓ రవి నాయక్, సర్వేయర్ షణ్ముఖ ప్రియ, హార్టికల్చర్ అసిస్టెంట్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## 18న ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఈనెల 18వ తేదీ శనివారం ధన్వంతరి జయంతి పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు నాయి బ్రాహ్మణ యువజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆవులపాటి బుజ్జిబాబు తెలిపారు.బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం రోజున ఉదయం 8 గంటలకు స్థానిక గాంధీ రోడ్డు నందు గల మంగళ భజన మందిరం నుంచి మంగళ వాయిద్యాలతో,మేళ తాళాలతో శోభాయాత్ర నిర్వహిస్తామన్నారు. కలియుగ పుణ్యక్షేత్రం తిరుపతిలో మొట్టమొదటిసారిగా ధన్వంతరి జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా నిర్వహించుకోవడం గర్వంగా ఉందన్నారు.కావున తిరుపతి జిల్లాలోని నాయీ బ్రాహ్మణ మేధావులు,విద్యావంతులు,సంగీత కళాకారులు,సెలూన్ షాపు ఓనర్లు వేలాదిమందిగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో నాయి బ్రాహ్మణ యువజన సేవా సంఘం ప్రతినిధులు మునిశేఖర్,ఆర్లి బాబు, వెంకటేష్, శ్రీనివాస్, గోకుల్, వెంకటలక్ష్మి, గీత,లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మరాజుపల్లి సచివాలయాన్ని తనిఖీ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్ :** మండలంలోని అమ్మరాజు పల్లి గ్రామ సచివాలయాన్ని బుధవారం పెద్దపంజాణి తాసల్దార్ హనుమంతు ఎంపీడీవోతో కలిసి తనిఖీ చేశారు. పంట నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని రైతులు, పంటల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సిబ్బందికి తెలియజేశారు. వ్యవసాయ శాఖ హార్టికల్చర్, సిరికల్చర్ ఉద్యోగస్తులు రెవెన్యూ శాఖ సిబ్బంది, గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఈ పంట నమోదు వేగవంతం చేయాలని ఎంపీడీవో తాహసిల్దారులు సిబ్బందికి సూచించారు.

## ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవాన్ని బుధవారం పెద్దపంజాణి మండలం నిడిగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు చేతుల పరిశుభ్రత గురించి ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ఆరోగ్యం కోసం అందరూ తప్పనిసరిగా చేతులను పరిశుభ్రం చేసుకోవాలని ఆరోగ్య సూత్రాలను పాటించాలని వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత ముఖ్యమని తాహసిల్దార్, ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపంజాణి తాహసిల్దార్ హనుమంతు, ఎంపీడీవో బాలాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నౌషాద్ పాల్గొన్నారు.

## బాలిరెడ్డిపాలెం సచివాలయం ఆకస్మిక తనిఖీ



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని బాలిరెడ్డిపాలెం సచివాలయాన్ని బుధవారం ఎంపీడీఓ సాయి ప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సిబ్బంది తప్పనిసరిగా హాజరు పట్టిక నందు నమోదు చేయాలని తెలిపారు. ఏమైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు సంబంధిత పంచాయతీ కార్యదర్శి వారికి తెలియజేస, మూమెంట్ రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేసి వెళ్ళవలసిందిగా తెలిపారు. సచివాలయానికి సంబంధించిన పలు రిజిస్టర్లు, రికార్డులు వెరిఫై చేశారు. సచివాలయానికి వస్తున్నటువంటి ప్రజానీకానికి ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రభుత్వ పథకాలు వారికి అందేలా చూడాలని ఎటువంటి అవినీతి మరియు అలక్ష్యం వహించకుండా పనిచేయాలని, పని పట్ల శ్రద్ధ వహించాలని మండలాన్ని జిల్లా పరిధిలో ప్రథమ స్థానానికి తీసుకురావాలని సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ తనిఖీ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రమేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ ధర్మకర్తల మండలి ఛైర్మెన్‌కు సన్మానం



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తూర్పు కనుపూరు ముత్యాలమ్మ దేవస్తానం ధర్మకర్తల మండలి ఛైర్మెన్ చిల్లకూరు ధశరధరామిరెడ్డిని నాయకులు ఘనంగా సన్మానించారు. బుధవారం ఉదయం ముత్యాలమ్మ దేవస్థానం వద్ద ధర్మకర్తల మండలి సభ్యురాలు మేకల కమల తెలుగుదేశం పార్టీ మండల బిసి సెల్ నాయకులు మేకల కుమార్, తిక్కవరం ఉప సర్పంచ్ ఆవుల ప్రభాకర్, సిలిక వ్యాపారి ఎన్ చంద్రశేఖర్‌లు కుటుంబ సభ్యులతో కలసి అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి సభ్యురాలు కమల మాట్లాడుతూ తనకు ఈ పదవి ఇవ్వడంలో సహాయ సహకారాలు అందించిన మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి, తెలుగుదేశం నాయకులు తానంకి నానాజీకి కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి సేవ చేసుకునే బాగ్యం కల్పించడంతోపాటు పార్టీలో తమకు తగిన గుర్తింపు ఇచ్చిన ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్‌కు బిసి సెల్ అధ్యక్షుడు మేకల కుమార్ ధన్యవాదాలు తెలియచేశారు.



## నూతన వీధి దీపాలు ఏర్పాటు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు ఏపీ వజ్రవేలు శెట్టి విధి, సామిల్ రోడ్ నందు కౌన్సిలర్ క్లస్టర్ ఇంచార్జ్ ఎస్.సోముశేఖర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రావు సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన పోల్స్ నందు స్ట్రీట్ లైట్స్ అమర్చడం జరిగింది.ఈ కార్యక్రమంలో 20 వ వార్డ్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ ,కో యూనిట్ నాను, తెలుగు దేశం పార్టీ నాయకులు రమేష్, సామిల్ రాము, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మామిడి రైతుల ఖాతాలో నగదు జమ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**– జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** జిల్లాలోని మామిడి రైతులకు కిలోకు రూ.4 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహక నగదును అందించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో ఉమ్మడి జిల్లాలోని 37,881 మంది బ్యాంకు ఖాతాల్లో రూ.172.84 కోట్లు జమ చేసిందని, మామిడి రైతులకు కిలోకు రూ.4 చొప్పున టన్ను మామిడి కాయలకు ప్రోత్సాహక నగదు ఇచ్చిన ఘనత ప్రభుత్వానిదని, అర్హత ఉన్నా నగదు జమ కాని రైతులు ఈ నెల 30వ తేదీలోగా ఆయా మండల రైతు సేవా కేంద్రాలు, ఉద్యాన శాఖ కార్యాలయాల్లో వినతులు ఇవ్వాలన్నారు. ఏదైనా సందేహాలు ఉంటే 08572-242777 టోల్ ఫ్రీ నెంబర్ కు సంప్రదించి వివరాలు తెలుసుకోగలరని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పై ప్రకటనలో తెలిపారు.

## ముత్యాలమ్మ తల్లి దేవస్థానం కమిటీ ఛైర్మన్‌ను కలిసిన టీడీపీ నేత మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి



**కోట, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం శ్రీ శ్రీ శ్రీ తూర్పు కనుపూరు గ్రామంలో గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి దేవస్థాన నూతన కమిటీ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన కోట మండలం దొరువుకట్ట గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు చిల్లకూరు దశరథరామిరెడ్డిని ఆయన నివాసంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు" మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాల, చాక్లెట్ మాలతో, సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆపద్బాంధవుడు, సేవాగుణం, మంచి మనసు వ్యక్తి చిల్లకూరు దశరథరామిరెడ్డికి శ్రీశ్రీశ్రీ కనుపూరు ముత్యాలమ్మ తల్లి దేవస్థాన నూతన కమిటీ ఛైర్మన్ గా పదవి రావడం మాకు ఎంతో సంతోషకరమని తెలిపారు.బాధ్యతలు చేపట్టటానికి సహకరించిన గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో కోట మండలం ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి కోటేశ్వరరావు, అక్బర్ బాషా, మైనార్టీ నాయకులు నౌషద్ బాషా, తిమ్మనాయుడుపాలెం బూత్ కో కన్వీనర్ మర్రి నాగభూషణం, నాగేళ్ల గురునాథం, తెలుగుదేశం పార్టీ నాయకురాలు రాజేశ్వరి, నాగేళ్ల నారాయణ, కోట మండలం తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా – కో–కన్వీనర్ మీజూరు మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ శాంతీపురమే లక్ష్యం - స్వచ్ఛ అవార్డు గ్రహీతలకు సన్మానం



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర స్థాయిలో ఉత్తమ స్వచ్ఛ గ్రామ పంచాయతీ అవార్డు పొందినందులకు గాను బుధవారంవ కెన మాకులపల్లె గ్రామ సచివాలయంలో అవార్డు గ్రహీతలకు మండలంలోని ప్రజా ప్రతినిధులు అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భముగా ఏపీఆర్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్ మేరకు మండలంలోని అన్ని గ్రామాలను చెత్తరహిత గ్రామాలుగా తీర్చిదిద్ది స్వచ్ఛ శాంతీపురమే లక్ష్యముగా పనిచేస్తామని, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, జిల్లా కలెక్టరు ప్రాజెక్టు డైరెక్టరు, కడ, కుప్పం వారి పర్యవేక్షణలో స్వచ్ఛ శాంతీపురంగా తయారుచేస్తామని ఎంపీడీవో తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు సంయుక్తంగా కలిసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడింపించాలని కోరారు. అలాగే అవార్డు గ్రహీతలైన సర్పంచ్ ఎ.వి. జయరాం పంచాయతీ కార్యదర్శి స్వాతి ఎంపీడీవోను ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఉదయ్ కుమార్, మాజీ మండల టిడిపి అధ్యక్షులు విశ్వనాథనాయుడు,క్లస్టర్ ఇంచార్జ్ చంద్ర శేఖర్,యూనిట్ ఇంచార్జ్ రాజేంద్ర,కెనమాకులపల్లె పంచాయతీ టిడిపి అధ్యక్షులు పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు జయరామ్ నాగరాజు శివ ఈ రమేష్ ఈ శివ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఉద్యోగుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా అవ్వారు శ్రీనివాసులు



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** "ఆంధ్ర ప్రదేశ్ ఇంటర్మీడియట్ ఉద్యోగుల సేవా సంఘం"రాష్ట్ర అధ్యక్షుడిగా తిరుపతికి చెందిన అవ్వారు శ్రీనివాసులు ఎన్నుకోబడ్డారు. ఈ మేరకు సోమవారం విజయవాడ గాంధీనగర్ లోని "ఎన్జీవో హోమ్" నందు ఇంటర్మీడియట్ ఉద్యోగుల సేవా సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నిక ఏపీ ఎన్జీవో జనరల్ సెక్రెటరీ డి.వి.రమణ ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేయడంలో ఎన్నికల అధికారులుగా శ్రీరామ్ ప్రసాద్,సతీష్,నాయుడు వ్యవహరించారు.ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ ఉద్యోగుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా అవ్వారు శ్రీనివాసులును ఎంపిక చేయడం జరిగింది.రాష్ట్ర కార్యవర్గ ఎన్నికల్లో రాష్ట్రంలో ఉన్నటువంటి 13 ఉమ్మడి జిల్లాల నుంచి సుమారు 200 మంది బోధ నేతల సిబ్బంది,ఆయా జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవ్వారు శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సంఘం లోని ఉద్యోగులందరినీ కలుపుకుని ముందుకెళ్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## బత్తుల వాళ్ళలం గ్రామంలో వ్యాక్సినేషన్



**వరదయ్యపాలెం మేజర్‌న్యూస్:** మండలంలోని బత్తులవాళ్ళం గ్రామంలో హెల్త్ సూపర్వైజర్ పవన్ కుమారి ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగింది. గ్రామంలోని తల్లిదండ్రులందరినీ ఉద్దేశించి హెల్త్ సూపర్వైజర్ మాట్లాడుతూ వ్యాక్సిన్ అంటే మన పిల్లలను అనేక రకాల జబ్బుల నుండి కాపాడే ఒక రక్షణ కవచం.కాబట్టి పుట్టిన పిల్లలకు సహజంగా రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. వ్యాక్సిన్ ద్వారా వారిలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది, తద్వారా తీవ్రమైన వ్యాధుల బారిన పడకుండా ఉంటారు. వ్యాక్సినేషన్ అనేది ఒక క్రమ పద్ధతిలో జరుగుతుంది. మీ పిల్లలకు ఏ వయసులో ఏ టీకాలు వేయించాలో వైద్యులు లేదా మేము ఆశా వర్కర్ల ద్వారా మీకు తెలియజేస్తాము. ప్రతి ఒక్కరూ CPR పై అవగాహన కలిగి ఉండాలని, పొగాకు కు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని, చెప్పడం జరిగింది. పై కార్యక్రమంలో ఏఎన్ఎం కవిత, ఎం ఎల్ హెచ్ పి నిఖిల, ఆశ వర్కర్లు వాణి, విజయ పాల్గొన్నారు.

## ఏపిజె అబ్దుల్ కలాం జీవితం భావితరాలకు స్ఫూర్తి



**గూడూరు, మేజర్‌న్యూస్:** సాధారణ కుటుంబంలో పుట్టి అకుంఠిత దీక్షతో ఇస్రో శాస్త్రవేత్తగా, భారత 11వ రాష్ట్రపతిగా ఎదిగిన ఏపిజె అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని జనసేన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరుజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావ్ అన్నారు. బుధవారం నియోజకవర్గం జనసేన్ పార్టీ కార్యాలయంలో ఏపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుంచి వచ్చి దేశం గర్వించదగిన శాస్త్రవేత్తగా కలాం ఎదగడంతోపాటు 'మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా కీర్తి గడించారనీ తెలిపారు. రాష్ట్రపతి పదవికే వన్నె తీసుకువచ్చిన అబ్దుల్ కలాం తన ప్రసంగాలతో యువతలో స్ఫూర్తి నింపారనీ, అబ్దుల్ కలాం జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. అనంతరం పిఓసి మోహన్ మాట్లాడుతూ ఒక పేపర్ బాయ్‌గా పనిచేసి, గొప్ప శాస్త్రవేత్తగా ఎదిగి భారతదేశానికి రాష్ట్రపతి అయిన ఆయన జీవితం ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. అబ్దుల్ కలాం సేవలను ఈ సందర్భంగా స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నాగార్జున, వంశీ కృష్ణ, సాయికిరణ్, విజయ్, శ్రీను, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల వృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా సమానంగా ముందుకు సాగాలి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పరిధిలో పరిశ్రమల ఆధునికీకరణ, పర్యావరణ పరిరక్షణ, పరిశ్రమల అభివృద్ధి శుభ్రత కార్యక్రమాలను ప్రోత్సహించే దిశగా ఏపీఐఐసి ఇండస్ట్రియల్ పార్ట్‌నర్ షిప్ డ్రైవ్ భాగంగా విస్తృత కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయంలోని కలెక్టర్ ఛాంబర్ నందు ఏపీ ఐఐసి ఇండస్ట్రియల్ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల వృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా సమానంగా ముందుకు సాగాలని ఇందులో భాగంగా జిల్లా పరిధిలో పరిశ్రమల ఆధునికీకరణ, పర్యావరణ పరిరక్షణ, పరిశ్రమల అభివృద్ధి, శుభ్రత కార్యక్రమాలను ప్రోత్సహించే దిశగా ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్‌ను అక్టోబర్ 15 నుండి నవంబర్ 15 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరిశ్రమల మౌలిక సదుపాయాల ఆధునీకరణ, స్థిరమైన అభివృద్ధి చర్యలు, పరిశ్రమలు అండ్ పెట్టుబడుల ప్రోత్సాహ కార్యక్రమాలు, శుభ్రత అండ్ పారిశుధ్య డ్రైవ్, మొక్కల నాటే కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు.



జిల్లా వ్యాప్తంగా పరిశ్రమల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, శుభ్రమైన పారిశ్రామిక వాడలు స్థాపన, పెట్టుబడిదారుల సహకారం ద్వారా పరిశ్రమలవృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పరిశ్రమల అభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ చిత్తూరు జోనల్ మేనేజర్ వైవికె సుబ్బారావు, డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ సెంటర్ జనరల్ మేనేజర్ సూరిబాబు, పారిశ్రామికవేత్త సురేష్ బాబు పాల్గొన్నారు.

## రుయా హెల్త్ డిపార్ట్‌మెంట్ సర్వీస్ మెంబర్‌గా మునస్వామి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రాయలసీమకే తలమానికమైన రుయా ఆసుపత్రి హెల్త్ డిపార్ట్మెంట్ సర్వీస్ మెంబర్‌గా జనసేనపార్టీ తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి భూనపల్లి మునస్వామిని బుధవారం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మునస్వామి మాట్లాడుతూ తిరుపతి రుయా ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్యుల దృష్టికి తీసుకెళ్తానని, అలాగే ఆసుపత్రిలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు రోగులకు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నాణ్యవంతంగా జరిగేలా చర్యలు చేపడతానని చెప్పారు. కార్పొరేట్ వైద్య సేవలు రోగులకు అందేలా వైద్యాధికారులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలను ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. బుధవారం రుయా ఆస్పత్రిలో జరిగిన హెచ్‌డిఎస్ సమావేశంలో మునస్వామి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌లకు తనను నియమించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మునస్వామి 2014 నుంచి జనసేన పార్టీ తిరుపతి నియోజకవర్గంలో బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తూ వచ్చారు. పార్టీకి విధేయుడుగా వీటి వల్ల జరిగిన ఎన్నికలలో అరణి శ్రీనివాసులు ఎమ్మెల్యేగా గెలుపొందడంలో మునస్వామి కీలకపాత్ర పోషించారు. మునుస్వామి పార్టీకి చేసిన సేవలను గుర్తించి రుయా ఆస్పత్రి హెచ్‌డిఎస్ మెంబర్‌గా నియమించడం పట్ల కూటమి నాయకులు, స్నేహితులు సన్నిహితులు అభినందనలు తెలిపారు.



## మధ్యాహ్నభోజనంలో నిర్లక్ష్యం

**విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత లోపం**

**గుడ్డు సరఫరాలో సన్రైజ్ ఆగ్రో ఫామ్‌కు నోటీసులు జారీ**

**భోజనం లోపాల పట్ల హెచ్‌ఎంలకు సోకాజ్ డిఇఓ నోటీసులు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు అందించే మధ్యాహ్నభోజనంలో అధికారుల నిర్లక్ష్యంపై డీఈఓ కేవిఎన్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేణిగుంట మండలంలోని ఆర్.మల్లవరం జెడ్‌పీహెచ్‌ఎస్, ఎంపిపిఎస్ పాఠశాలలను బుధవారం ఎఫ్ఏ2 పరీక్షల నిర్వహణ నిమిత్తం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనం పథకంలో లోపలను గుర్తించారు. పాఠశాలల్లో విద్యార్థులకు కలర్ కోడింగ్ లేని కోడిగుడ్లను పరిశీలించారు. బరువు తక్కువగా ఉన్న గుడ్లను గుర్తించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరఫరా నాణ్యతను పరిశీలించకుండా స్వీకరించడంపై మండి పడ్డారు. వంటగదిలో స్టోర్ రూములు అపరిశుభ్రంగా ఉన్నాయి. విద్యార్థులు ఆరోగ్య భద్రతకు విరుద్ధంగా ఉన్నాయని గుర్తించారు. విద్యార్థులు పట్ల నిర్లక్ష్యం వహించిన జెడ్‌పీహెచ్‌ఎస్, ఎంపిపిఎస్ ఆర్. మల్లవరం పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శోకాజ్ నోటీసులు జారీ చేశారు. అలాగే



పాఠశాలకు గుడ్లు సరఫరా చేసే సన్రైజ్ ఆగ్రో ఫామ్ సంస్థకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. విద్యార్థుల ఆహార నాణ్యత పరిశుభ్రత భద్రతకు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. మధ్యాహ్నం భోజన పథకంలో నుసుగులు గమనించి సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఇఓ హెచ్చరించారు.



## రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణులంతా టీడీపీ ప్రభుత్వం వైపే

**పార్టీ కోసం కష్టపడితే పదవులు వాటంత అవే వస్తాయి**

**ఊపిరి ఉన్నంతవరకు చంద్రబాబు తోనే ఉంటాము**

**ఉచిత విద్యుత్ 400 యూనిట్లకు పెంచేలా కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లతా**

**టిడిపి రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు వైద్యం శాంతారామ్**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణులంతా తెలుగుదేశం ప్రభుత్వం వైపే ఉన్నారని రాష్ట్ర రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు వైద్యం శాంతారాం తెలిపారు. బుధవారం తిరుపతిలోని సిపిఎం కార్యాలయంలో రాష్ట్ర టిడిపి నాయి బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్రకార్యవర్గ సమావేశం అధ్యక్షులు వైద్యం శాంతారాం అధ్యక్షతన జరిగింది. వైద్యం శాంతారాం మాట్లాడుతూ రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణులంతా ఐక్యంగా పోరాడితే ఎలాంటి సమస్యనైనా పరిష్కరించుకోవచ్చునని చెప్పారు. ఈసారి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీలో నాయి బ్రాహ్మణులకు ఐదు మందికి చోటు కల్పించేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. మన నాయిబ్రాహ్మణ కులంలో ఎవరైనా కష్టంలో ఉంటే ఆదుకుంటామన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో కమ్యూనిటీ భవనాల కోసం కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చొరవ చూపుతామన్నారు. సెలూన్ షాపులకు ఇప్పుడిస్తున్న 200 యూనిట్లకు మించి మరో 200 యూనిట్లకు పెంచేలా కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1200 దేవాలయాలలో నాయి బ్రాహ్మణులకు పాలక మండలిలో చోటు కల్పించారన్నారు. నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన చాలావరకు హామీలన్నిటిని నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణులంతా ప్రత్యేక ధన్యవాదాలు చెప్పుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర క్షవృత్తిదారుల సంఘం అధ్యక్షులు గంగులప్ప, వాసు, నటరాజ, హుస్సేన్, కళ్యాణకట్ట ఉద్యోగ సంఘం నేత ప్రసాద్ రాష్ట్రంలోని 26 జిల్లాలకు చెందిన నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, వివిధ హోదాలలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణ సంఘం నేతలు పాల్గొన్నారు.





## మహిళల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మహిళల్లో అభివృద్ధి చెందుతున్న రాష్ట్ర



అభివృద్ధి చెందినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ప్రజలకు రాష్ట్రంలోని డబుల్ ఇంజన్ సర్కార్.. డబుల్ వరాలను ఇచ్చిందని, సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమ అందించగా, సూపర్ జీఎస్టీతో ధరలు తగ్గించడం జరిగిందని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ చెప్పారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" విజయోత్సవ బహిరంగ సభ గుడిపాల మండలంలో బుధవారం అట్టహాసంగా జరిగింది. వేలాదిగా తరలివచ్చిన మహిళలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో బహిరంగ సభ కిక్కిరిసింది. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జీఎస్టీ శ్లాబులుతగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ దేశంలోనే మొదటిసారిగా అసెంబ్లీగా ప్రవేశపెట్టి అభినందించిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జీఎస్టీ శ్లాబుల తగ్గింపు వల్ల రాష్ట్రానికి సుమారు 8వేలకోట్ల నష్టం వచ్చినా. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు మహిళల కు ఉపయోగకరంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తోతాపురి మామిడి కిలోకి రూ.4 రాయితీ సొమ్ములను రెండు రోజుల క్రితం రైతుల ఖాతాలో జమ చేసినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో ప్రజలకు సంక్షేమం.. అభివృద్ధి.. రెండు అందుతున్నాయని.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకే 50 శాతం స్థానాలు ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలంతా కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.

**ఘనంగా ప్రమాణ స్వీకారాలు....** కార్యక్రమంలో భాగంగా గుడిపాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం త్రీ మెన్ కమిటీ చైర్మన్‌గా ప్రతాప్ నాయుడు, సభ్యులుగా హరి, సెల్వి గురునాథంలు ప్రమాణ స్వీకారం చేశారు. గుడిపాల మండలం తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. మండల పార్టీ అధ్యక్షులుగా సుబ్బానాయుడు, ఉపాధ్యక్షుడిగా



ధన సింగ్, ప్రధాన కార్యదర్శిగా బాలసుబ్రమణ్యం యాదవ్, ఇతర సభ్యులు, అనుబంధ కమిటీలు ప్రమాణ స్వీకారం చేశారు. సమావేశంలో చిత్తూరు తెదేపా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు సిఆర్ రాజన్, మేయర్ ఎస్.అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే మనోహర్, గుడిపాల మండల పార్టీ అధ్యక్షులు సుబ్బానాయుడు, ఉపాధ్యక్షులు ధన సింగ్, కమిటీ చైర్మన్ ప్రతాప్ నాయుడు ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా సింగల్‌విండో త్రీ మాన్ కమిటీ సభ్యులు, తెదేపా నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, సురేంద్ర కుమార్, బాలాజీ నాయుడు, వెంకటేష్ యాదవ్, లీలావతి, రాజేశ్వరి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు రూప్ కుమార్, భాజపా అధ్యక్షులు రమాదేవి, గుడిపాల నాయకులు దీపశ్రీ అనిల్, సుమతి, నాగరాజు యాదవ్, పీటర్, బాలాజీ నాయుడు, శరత్, రంగారెడ్డి, రవి నాయుడు, గోపి, విక్టోరియా, ఉదయ, లలిత, చిత్తూరు నగర తెదేపా కమిటీ, గుడిపాల మండల కమిటీ నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## బహిరంగ ప్రదేశాలలో విద్యుత్ నియంత్రికలు

(మొదటిపేజీ తరువాయి)

ముందస్తు ఆలోచన లేకుండా రెస్కో అధికారులు దశాబ్దాల క్రితం కుప్పం పట్టణంలో జనవాసాల మధ్య విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసినప్పుడు అయితే జనంలేక సరిపోయేది. ప్రస్తుతం జనాభా అప్పటికి నాలుగింతులు పెరగడంతో ట్రాన్స్ఫార్మర్లు ప్రమాదాలను సూచిస్తున్నాయి. అప్పుడప్పుడు ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవడం, షాక్ సర్క్యూట్‌తో అగ్గిరవ్వలు రాలడం వంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ట్రాన్స్ఫార్మర్ల కింద ఉన్న వ్యాపారులపై ఏదైనా విద్యుత్ తీగలు తెగిపడితే పెనుప్రమాదం సంభవించే అవకాశాలు ఉన్నాయి. ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నలు జనంనుంచి ఎదురవుతుంది. కుప్పం పట్టణంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్లను జనవాసాలకు దూరంగా తరలించి కంచె వంటి భద్రతా చర్యలు తీసుకోవాలని జనం కోరుతున్నారు. విద్యుత్ అధికారులు ఏవిధంగా స్పందిస్తారో వేచిచూద్దాం.

**తప్పిన పెనుప్రమాదం....** బుధవారం కుప్పం పట్టణంలోని బాలికల పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్లు పెను ప్రమాదం తప్పింది. ట్రాన్స్ఫార్మర్ కింద, చుట్టూ చిరు వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ట్రాన్స్ఫార్మర్ నుంచి ఉన్నపలంగా నిప్పు రవ్వలు రావడంతో ట్రాన్స్ఫార్మర్ల కింద దుకాణం నిర్వహిస్తున్న దుకాణదారుడు ఎగసిపడి పరుగులు తీశాడు. నిప్పు రవ్వలతోనే ఆగిపోవడంతో ప్రమాదం తప్పింది. ట్రాన్స్ఫార్మర్ పేలిన, తీగలు తెగి పడిన, చిల్లర దుకాణదారుల పరిస్థితి రకంగా ఉండేది..? ఇలా పట్టణంలో పలు ప్రాంతాల నుంచి పలు ట్రాన్స్ఫర్లను వద్ద ఇదే పరిస్థితి ఎదురవుతుంది. కొన్నిచోట్ల చెత్తలు వేయడంతో తీగలు ఉన్న విషయమే తెలియకుండా పోతుంది. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. బుధవారం లాంటి సంఘటనలు పునరావృతం అయితే పెను ప్రమాదాలు తప్పవని తెలుస్తుంది. రెస్కో అధికారులు ఇప్పటికైనా స్పందించి ట్రాన్స్ఫార్మర్లను జనావాసాలకు దూరంగా తరలించి కంచెను ఏర్పాటు చేయాలని జనం కోరుతున్నారు.

## ఈ యాప్‌ని డౌన్లోడ్ చేసుకోండి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఈరోజు తిరుపతిలో ప్రొఫెషనల్, ఎక్స్ఛేంజ్ డిపార్ట్మెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగమల్లేశ్వర రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలు ప్రకారంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకి ప్రతి ఒక్కరు



సురక్షిత యాప్‌ని డౌన్లోడ్ చేసుకుని ప్రతి ఒక్కరు ప్రతి బాటిల్ మీద ఆలోమార్క్‌ను స్కాన్ చేసుకొని వాడుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్క వినియోగదారుడు అపోహాలని నమ్మొద్దని ఈ యాప్ ద్వారా ప్రతి ఒక్కరు ఆలోమార్క్ మీ మొబైల్‌లో పరిశీలించుకోవచ్చని చెప్పారు. ఏపీ సురక్షిత యాప్ మొబైల్‌లో ప్రతి ఒక్క డీటేల్స్ వస్తుందని చెప్పారు. తిరుపతి అర్బన్ సిఐ రామచంద్ర, ఎస్సై జయశంకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఇంటర్నెట్ గేట్‌వేగా ఏపీ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** విశాఖపట్టణంలో గూగుల్ అతి పెద్ద భారీ ఏఐ హబ్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ కీలకమైన అంతర్జాతీయ ఇంటర్నెట్ గేట్‌వేగా రూపాంతం చెందనుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. అంతేకాకుండా గూగుల్ సేవలకు విశాఖ కేంద్రంగా మారునుందని చెప్పారు. దీంతో దేశం వికసిత్ భారత్ దిశగా అడుగులు వేయనుందన్నారు. దేశప్రధాని నరేంద్రమోడీ సహకారంతో ఏపీని ప్రపంచ చిత్రపటంలో నిలపడంతో పాటు, సంస్కరణల రారాజుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కీర్తి గడించారని ఆయన తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌కు గూగుల్‌ను తీసుకొచ్చి డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ దిశగా సరికొత్త అధ్యాయానికి నాంది పలకడంలో మంత్రి నారా లోకేష్ బాబు కీలక పాత్ర పోషించారని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ కొనియాడారు. విశాఖలో ఏఐ డేటా హబ్ ఏర్పాటు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం- గూగుల్ మధ్య ఢిల్లీలో జరిగిన ఒప్పందాన్ని చారిత్రాత్మక ఘట్టంగా బుధవారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రకటనలో అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో తాను కూడా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ను ఏర్పాటు చేయడం ద్వారా ఆవిష్కరణలు, అవకాశాలకు ఆంధ్రప్రదేశ్ కేంద్ర బిందువుగా మారనుందని, దేశానికే తల మానికం కానుందని తెలియజేశారు. గూగుల్ వి15 బిలియన్లు అంటే సుమారు 1,25,000 కోట్ల భారీ పెట్టుబడులతో విశాఖపట్నం ఇప్పుడు అంతర్జాతీయ దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. అమెరికా వెలుపల గూగుల్ అతిపెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏవన్‌హబ్బుగా వైజాగ్ రూపుదిద్దుకుంటున్న నేపథ్యంలో టెక్ దిగ్గజాలు తమ వ్యూహాలను మార్చుకోవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ మెగా ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగాను పరోక్షంగాను 1,88,000 ఉద్యోగాలు లభిస్తాయాని ఆయన పేర్కొన్నారు.క్లౌడ్ ఆర్కిటెక్టులు, ఎంటర్ప్రైస్ కస్టమర్ల కోసం గూగుల్ క్లౌడ్ సేవలను రూపొందించడం, క్లౌడ్ మౌలిక సదుపాయాలను ఆప్టిమైజ్ చేయడంతో పాటు సైబర్ సెక్యూరిటీ, డేటా గోప్యత, భారతదేశపు డేటా సార్వభౌమాధికారం, భద్రత అవసరాలకు కనుగుణంగా గిగావాట్ -స్కేల్ డేటా సెంటర్ భద్రతను పర్యవేక్షిస్తుందని ఎంపీ దగ్గుమళ్ళ వివరించారు. భారత్‌లో ఆధునిక సాంకేతికత, ఏఐ ఆవిష్కరణలు వేగవంతమవుతాయని, తద్వారా దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు ఊత మిస్తాయన్నారు. ఇంత భారీ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు రావడానికి సహకరించిన మోదీ ప్రభుత్వానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళప్రసాదరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఏపీ, గూగుల్ మధ్య ఢిల్లీలో జరిగిన ఒప్పందం సందర్భంగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు తన ఆంగ్లభాష ప్రావీణ్యంతో సభికులను ఆకట్టుకోవడం.. తండ్రికి తగ్గ తనయుడిగా తెలుగు ప్రజలు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై లోకేష్ బాబుకున్న చిత్తశుద్ధిని తెలియజేసిందన్నారు. రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టి, దీపావళి పర్వదినాన విశాఖలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుతో తెలుగు ప్రజల్లో నూతన వెలుగులు నింపేదిశగా ముందుకు సాగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.



## జేశాప్ క్రికెట్ జట్టుకు కమిషనర్ అభినందన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ -2025లో



విజేతగా నిలిచిన ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టను నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అభినందించారు. జర్నలిస్ట్‌స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్‌ఆంధ్రప్రదేశ్(జేశాప్) ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ జట్టు బుధవారం కమిషనర్ మౌర్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ టోర్నీలో రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి పాల్గొన్న 16 జట్లలో తిరుపతి జిల్లా జట్టు ఛాంపియన్స్‌గా నిలవడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు అందుకోవాలన్నారు. జిల్లా జట్టుకు కమిషనర్ తనవంతు సహాయ సహకారాలు అందించడంపై జేశాప్ జిల్లా జట్టు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేశాప్ జిల్లా అధ్యక్షులు విజయ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, జిల్లా జట్టు కెప్టెన్ శ్రీనివాసులు, క్రీడాకారులు మనోహర్, జగదీష్, సురేష్, శేఖర్, తుకారం, సతీష్, శ్రీనివాసులు, సాయి, ప్రసాద్ పాల్గొన్నారు.

## ట్రైన్ కిందపడి విద్యార్థి మృతి

### పాఠశాలలో మద్యం సేవిస్తున్నారని దండించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు... పరారై రైలు కిందపడిన యశ్వంత్

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థి పాఠశాలలకు మద్యం తీసుకుని వచ్చి సేవిస్తుండగా తెలుసుకున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల దగ్గరికి తీసుకువెల్లి మందరించే ప్రయత్నం చేసి తల్లిదండ్రులకు సమాచారం ఫోన్ ద్వారా అందించడంతో విద్యార్థి మనస్థాపం చెంది పరారై రైలు కిందపడి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కొంగరవారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యశ్వంత్ పదవ తరగతి చదువుతున్నాడు. యశ్వంత్ పాఠశాలలో మద్యం సేవిస్తుండగా చూసిన ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు దృష్టికి తీసుకువెళ్లారు.



ఆ విద్యార్థి యశ్వంతును ఉపాధ్యాయులు హెడ్మాస్టర్ వద్దకు తీసుకువెళ్లారు. విషయం తెలుసుకున్న ప్రధానోపా ధ్యాయులు యశ్వంత్ తల్లిదండ్రులకు ఫోన్ చేసి జరిగిన సమాచా రాన్ని తెలియజేశారు. ఇంతలో యశ్వంత్‌తో ఉపాధ్యాయులు మాట్లాడుతుండగానే, తల్లిదండ్రులు వచ్చి తనను కొడతారనే భయం తో ఆ విద్యార్థి యశ్వంత్ అక్కడి నుంచి పారిపోయాడు. పారిపోయిన విద్యార్థి యశ్వంత్ కోసం పాఠశాల విద్యార్థులతో పాటు ఉపాధ్యా యులు తల్లిదండ్రులు వెతక సాగారు. చివరకు చంద్రగిరి మండలం మొగిలి పట్టే సమీపంలోని రైల్వే పట్టాలపై పడి మృతిచెంది ఉండడాన్ని గుర్తించారు. దీంతో విద్యార్థి తల్లిదండ్రులు కన్నీరు మున్నీ రయ్యారు. పాకాల రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## రుయా జనరల్ ఆసుపత్రి అభివృద్ధి మండలి సమావేశం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీ వెంకటేశ్వర రామ్ నారాయణ రుయా జనరల్ ఆసుపత్రి అభివృద్ధి మండలి సమావేశం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్



అధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, మండలి సభ్యులైన లక్ష్మీపతి, కాజా మొహిద్దిన్, కరణం సందీప్, సూపరిండెంట్ డాక్టర్ రాధ ఎస్వీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ రవిప్రభు హాజరయ్యారు. ఈ సమావేశంలో సుమారు రెండు కోట్ల రూపాయల పైచిలుకు వ్యయంతో రుయా ఆసుపత్రి అభివృద్ధికి పలు కార్యక్రమాలకు కమిటీలో ఆమోదించారు. వీటిలో ప్రధానంగా పోస్ట్ ఆపరేటివ్ వార్డులో లీకేజీలు అరికట్టడానికి సుమారు 16.60 లక్షల రూపాయలు, టీబిసిడి అఈ.డీ. హెచ్ వార్డుల్లో నాలుగు లక్షల రూపాయల వ్యయంతో అవసరమైన రిపేర్లు మరో రూ.10లక్షల వ్యయంతో కొత్త బ్లాకులో తగిన రిపేర్లు మెయిన్ ఆపరేషన్ థియేటర్లో 2 లక్షల రూపాయల వ్యయంతో ఫ్లోరింగ్ కి అపాక్షి ట్రీట్మెంట్ చేయడం అత్యవసర విభాగంలో సెంట్రల్ ఎయిర్ కండిషన్ వ్యవస్థ ఆధునీకరణకు 11.5 లక్షల వ్యయంతో పనులు చేపట్టేందుకు ఆమోదించారు. వీటికి తోడుగా మరో 45 లక్షల రూపాయల వ్యయంతో మూడు అనస్తీసియా వర్క్ స్టేషన్లు 75 లక్షల రూపాయల వ్యయంతో ఐదు వెంటిలేటర్లు 15 లక్షల రూపాయలు వ్యయంతో ఐదు మల్టీ దానల్ మానిటర్లు చిన్నపిల్లల వార్డుల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు ఇబ్బందిని అధిగమించేందుకు చిన్నపిల్లల అత్యవసర చికిత్సకు అంతరాయం కలగకుండా 24.50లక్షల రూపాయల వ్యయంతో యుపిఎస్‌ల కొనుగోలుకు కమిటీలో ఆమోదించడమైనది. తదుపరి రూ.23.57కోట్లవ్యయంతో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ బిల్డింగును 31.12.2025 తేదీలోపు నిర్మాణం పూర్తి చేయాలని ఏపీ ఎంఎస్ఐడిసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తర్వాత తదుపరి 30 రోజుల లోపు అంటే జనవరి నెల 2026 లోపు ఈ క్రిటికల్ కేర్ బిల్డింగ్ ను పూర్తిస్థాయిలో పేషంట్ల వినియోగంలోనికి తీసుకురావడానికి తగిన ప్రణాళిక సిద్ధంచేయాలని సూపరిండెంట్, ప్రిన్సిపాల్ తదితర సంబంధిత అధికారులకు కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఆదేశాలిచ్చారు. దయనీయస్థితిలో ఉన్న డైట్‌కిచెన్ బిల్డింగ్‌ని ఆధునీకరించేందుకు ఏపీ ఎంఎస్ఐడిసి అధికారులు రూ.11.50లక్షల వ్యయంతో ప్రతిపాదించిన పలు అంశాలను కలెక్టర్ చర్చించారు. అదేవిధంగా ఆసుపత్రి లో నిరుపయోగంగా ఉన్న అనేక వస్తువులను అమలులో ఉన్న నిబంధనల మేరకు డిస్పోజ్ చేయుటకు సూపరిండెంట్ ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింటిండెంట్ (ఎస్‌విఆర్‌ఆర్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి, తిరుపతి) జాయింట్ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేటర్) ఎస్.వి.ఆర్.ఆర్. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ తిరుపతి, ఎస్వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.

## సముద్ర నాచు పెంపకానికి శ్రీకారం

**తడ, మేజర్‌న్యూస్:** పులికాట్ సరస్సులో సముద్ర నాచు పెంపకాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టడానికి అధికారులు శ్రీకారం చుట్టారు స్థానిక బీముల వారి పాలెం ఓడరేవులో రెండు యూనిట్ల ను సిద్ధం చేసి సరస్సులు వదిలారు దాదాపు 45 రోజులకు నాచు చేతికి వచ్చేందుకు అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. జి సి ఎఫ్ ఈ సి ఆర్ ఐ సి సి ప్రాజెక్టు ఆధ్వర్యంలో మత్స్యశాఖ స్పేస్ సంయుక్తంగా నాచు పెంపకాన్ని ప్రారంభించారు పలువురు మత్స్యకార మహిళలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో జి సి ఎఫ్ ప్రాజెక్టు జిల్లా కోఆర్డినేషన్ అసోసియేట్ డాక్టర్ ఎన్ జస్వంత్, మత్స్యశాఖ మండల అభివృద్ధి అధికారి హిమజ, ఏపిఎం రాజారెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ సుధాకర్,ఏపీఎంసీ డైరెక్టర్ ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

## కారూరు గ్రామంలో సిపిఆర్ పై అవగాహన సదస్సు



**తడ, మేజర్‌న్యూస్:** మండలంలోని కారూరు గ్రామంలో హెల్త్ సూపర్వైజర్ ముని లక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం సిపిఆర్‌పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతోపాటు వ్యాక్సినేషన్ కార్యక్రమం కూడా నిర్వహించారు అనంతరం ముని లక్ష్మీ మాట్లాడుతూ ఒక మనిషి అకస్మాత్తుగా క్రింద పడిపోతే అతనికి ఏ విధంగా సిపిఆర్ చేయాలి, వాక్సినేషన్ ఏ విధంగా వేయాలి అనేదానిపై ప్రజలకు అవగాహన కల్పించారు అదేవిధంగా ప్రతి ఒక్కరు పొగాకు దూరంగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కళ్యాణి, ఏఎన్ఎం శ్రీదేవి పాల్గొన్నారు.

## బలిజ కండ్రిక నుండి బెంగళూరుకు బస్సు సర్వీసు ప్రారంభించిన ఎమ్మెల్యే




**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో బలిజకండ్రిగ నుండి గంగాధర్ నెల్లూరు బెంగళూరుకు నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన ప్రభుత్వ విప్ మరియు జీడీ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం థామస్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బస్సు సర్వీసు ప్రారంభించిన ప్రజలందరికీ చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికలో పాల్గొన్నారు.

## ప్రజలు ఎలాంటి ఆపదలో ఉన్నా మొదటి సమాచారం పోలీసులకు ఇవ్వండి



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్ :** ప్రజలు ఎలాంటి ఆపదలో ఉన్న పోలీసు శాఖకు సమాచారం ఇవ్వాలని ప్రజల భద్రతనే పోలీస్ బాధ్యత అని ఎస్ఆర్ పురం ఎస్సై సుమన్ అన్నారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత చెడు అలవాట్లు నేర్చుకోవద్దని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆదర్శంగా నిలువాలన్నారు.ప్రజలకు ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కానీ,112 కానీ ఫోన్ చేస్తే అందుబాటులో ఉండి న్యాయం చేస్తామని అన్నారు.ఫ్రెండ్లీ పోలీస్ ద్వారా ప్రజలు అందరూ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఎస్ఆర్ పురం మండలంలో నెంబరు ప్లేటు లేకుండా,నెంబరు మార్చి వాహనాలు నడపరాదని.ప్రతీ ఒక్కరు నెంబరు ప్లేటు పెట్టకుని, హెల్మెట్ పెట్టుకుని లైసెన్స్, ఇన్సూరెన్స్ ఉంచుకుని ఆర్టీఏ నిబంధనల ప్రకారం వాహనాలు నడపాలని ఆయన సూచించారు. బండి నడిపే వ్యక్తికి 18 సంవత్సరాలు నిండి ఉండాలని ఎస్సై సుమన్ హెచ్చరించారు.

## సాయిరామ్ వసతి గృహంలో అన్నదానం



**గూడూరు, మేజర్‌న్యూస్:** సాయిరామ్ నిరాశ్రయుల వసతి గృహంలో శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) దాతృత్వంతో అన్నదానం నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం గమళ్ళపాలెంలో ఉన్న ఓం సాయి రాం వసతి గృహంలోని నిరాశ్రయలకు అన్నదానం నిర్వహించారు. మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ వచ్చే శీతాకాలంలో వృద్ధులు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మయూరి సతీమణి మహేశ్వరి, కేర్ టేకర్ కళ్యాణి పాల్గొన్నారు.

## వరదరాజన్ శర్మకు వేదాంతరత్న బిరుదు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జాతీయ సంకుత విశ్వవిద్యాలయం గురుకుల కేంద్ర విద్యార్థి వరదరాజం శర్మకు శ్రీకంచి కామకోటి పీఠం, కాంచి వేద వేదాంత శాస్త్ర సభ ఆధ్వర్యంలో బుధవారం అద్వైత వేదాంతరత్న బిరుదుతో ఘనంగా సత్కరించారు. వరదరాజన్ శర్మ శ్రీకాంచి వేదవేదాంత శాస్త్ర సభ ద్వారా అద్వైత వేదాంత శాస్త్రంలో సుప్రసిద్ధ తెనాలి పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా వరదరాజన్ శర్మ ప్రతిభను కంచి కామకోటి పిఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి ప్రశంసించారు. శాస్త్ర అధ్యయనంతో పాటు శాస్త్ర సంరక్షణకు కృషి చేయాలని సూచించారు. అనంతరం వర్సిటీ వీసీ ప్రొఫెసర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి, అద్వైత వేదంగా విభాగ అధ్యక్షులు ప్రొ.కె.గణపతి భట్, అద్వైత వేదాంత విభాగ ఆచార్యులు ప్రొ.సతీష.కె.ఎస్, వరదరాజన్ కు అభినందనలు తెలియజేశారు.

# 19 న సూపర్ జిఎస్‌టి అవగాహన ముగింపు కార్యక్రమం

**- జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఈ నెల సూపర్ జి ఎస్ టి అవగాహన ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. బుధవారం చిత్తూరు పట్టణంలో జిల్లా రెవెన్యూ అధికారి వారి కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ కమర్షియల్ ట్యాక్స్ ఆధ్వర్యం ఏర్పాటు చేసిన సూపర్ జి ఎస్ టి – సూపర్ సేవింగ్ పై జిల్లాలో విస్తృతంగా అవగాహన సదస్సులను నిర్వహించడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం సామాన్య మానవుడికి మేలు కలిగేలా జి ఎస్ టి 2.0 ద్వారా పన్ను విధానంలో సంచాలనాత్మకమైన మార్పులు తీసుకువచ్చిందని తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహించమన్నారు.జిల్లా లోని అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం కల్గించే విధంగా జిఎస్టి శ్లాబులను ప్రభుత్వం సవరించిందని, దీనిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెవెన్యూ శాఖ అధికారి టెలికాన్ కాన్ఫరెన్స్ ద్వారా తెలిపారు. ఈ నెల 19 వ తేదీన జ్యోతిరావు పూలే భవనం నందు ఎగ్జిబిషన్ నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా వ్యవసాయ, పరిశ్రమల, కార్మిక, మున్సిపాలిటీ, పంచాయతీ, జిల్లా పర్యాటక, క్రీడా, విద్యుత్, వైద్య, విద్య, డిఆర్డిఏ, మెప్మా శాఖలు స్టాల్స్ నిర్వహిస్తారని తెలిపారు.

## పన్నుల ద్వారా పంచాయతీకి వనరులు పెంచండి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** వివిధ రకాల పన్నులు, పన్నేతర ద్వారా పంచాయతీకి వనరులు పెంచుకోవాలని మండల ఎంపీడీఓ ప్రమీలరాణి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు గ్రామ పంచాయతీకి సొంత వనరులు ఎలా పెంచుకోవాలి అనే దానిపై సర్పంచులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, పంచాయతీ కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.ఈ సందర్భంగా ఎంపిడిఓ ప్రమీలరాణి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందాలంటే సొంతంగా వివిధ మార్గాల ద్వారా వనరులు పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీ హరి, శిరసనంబేడు గ్రామ పంచాయతీ సర్పంచ్ గుంటపూడి పెంచలయ్య,చెంబేడు గ్రామ పంచాయతీ సర్పంచ్ పిన్నాబత్తిన ధర్మయ్య,పుల్లూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ చిందేపల్లి శ్రీనివాసులు రెడ్డి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా సానుభూతి పరులు ఇంట విషాధం

**-నివాళులు అర్పించిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి..**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులు ఇంట విషాదం చోటు చేసుకుంది. ఆ విషయం తెలుసుకున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నివాళులు అర్పించారు. చంద్రగిరి రెడ్డివీధికి చెందిన నారంగారి సిద్ధమ్మ ఆకస్మికంగా మృతి చెందారు. ఆమె భౌతిక కాయానికి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిద్ధమ్మ కుమారుడు నారం గారి మదన్ మోహన్ రెడ్డిని పరామర్శించారు. చంద్రగిరికి చెందిన వైకాపా బీసీ నేత పండ్లూరి మునిరత్నం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

## రేపు పిడిఎస్ఓ జిల్లా మహాసభ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పిడిఎస్ఓ జిల్లా మహాసభ ఈనెల 17వ తేదీ యూత్ హాస్టల్ వేదికగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి ఆర్.ఆష తెలిపారు. ఈ మేరకు బుధవారం జిల్లా మహాసభ విజయవంతం చేయాలని కోరుతూ ఎస్వీయూ ప్రధాన గేటు వద్ద జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ విద్యా కేంద్రమైన తిరుపతి నగరంలో నాణ్యమైన విద్యను అందించడంలో పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. ఎటు వెతికినా ప్రభుత్వ బడుల జాడ కనవడక ప్రైవేటు, కార్పొరేట్ బడులు మూడు పువ్వులు, ఆరు కాయలుగా విలసిల్లుతున్నాయిన్నారు. ప్రభుత్వ నియమ, నిబంధనలు ప్రైవేటు యాజమాన్యాలుపై విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లోపమని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యారంగ సమస్యలపై జిల్లా మహాసభను ఏర్పాటు చేశామని, విద్యార్థులు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దేవేంద్ర, జిల్లా కమిటీ సభ్యులు స్రవంతి, పవన్, దేవేంద్ర, బాలాజీ, అజయ్, భాను, సతీష్ పాల్గొన్నారు.

## ప్రజల అవృద్ధికి లక్ష్యాలు గొప్పవి

**శ్రీ భారత్ ట్రస్ట్ సేవలపై మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు**



**కోట, మేజర్‌న్యూస్:** కుల, మతాలకు అతీతంగా ప్రభుత్వ పాఠశాల పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి విద్యా వికాస కేంద్రాలను శ్రీ భారత్ ట్రస్ట్ నిర్వహించడం పట్ల పూర్వపు భారత ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు హర్షం వ్యక్తం చేయడం జరిగిందని శ్రీ భారత్ ట్రస్ట్ చైర్మన్ కె కోటేశ్వరరావు తెలియజేశారు. హైదరాబాదులోని వెంకయ్య నాయుడు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే కోట, వాకాడు మండలాల్లోని గోవిందపల్లి పల్లెపాలెం, తూపిలిపాలెం, కొండూరుపాలెం గ్రామాల్లో మూడు విద్యా వికాస కేంద్రాలు ప్రారంభమై నడుస్తున్నాయని, ఈ నెలలోనే మరో రెండు పాఠశాలను ప్రారంభించనునట్లు కోటేశ్వరరావు వెంకయ్యనాయుడుకి వివరించారు.

1 పేదలకు ఉచిత విద్య,2 ఆరోగ్యం,3 పర్యావరణం, 4 రైతు వికాసం – వారి అభివృద్ధి, 5 కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పేదలకు సక్రమంగా అందేలా కృషి చేయడం, 6 మహిళ సాధికారత – మహిళాభివృద్ధి, ఈ 6 కార్యక్రమాలను లక్ష్యంగా చేసుకుని తమ ట్రస్ట్ పనిచేస్తుందని వెంకయ్య నాయుడుకి వివరించినట్లు కోటేశ్వరరావు తెలిపారు. ఇటీవల తాను కూడా నాయుడుపేట సమీపంలోని పెళ్లకూరు మండలంలో ఓ ట్రస్టు నిర్వహించే సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నాని వారు కూడా మంచి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని, మంచి కార్యక్రమాలతో మీరు లక్ష్యాలు చేరుకునేందుకు కృషి చేస్తూ ఉండాలని వెంకయ్య నాయుడు తనకు సూచించినట్లు కోటేశ్వరరావు తెలిపారు. అదేవిధంగా తన పర్యటన సందర్భంగా శ్రీ భారత్ ట్రస్ట్ సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు కోట ప్రాంతానికి వస్తానని వెంకయ్య నాయుడు చెప్పారని కోటేశ్వరరావు తెలిపారు.తమ ఆహ్వానానికి స్పందించినందుకు వెంకయ్య నాయుడుకు ట్రస్ట్ తరపున కృతజ్ఞతలు తెలియజేసినట్లు కోటేశ్వరరావు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్లో ఉద్యోగ చట్టం అమలు చేయాలి

**–పోతులూరి మాసమయ్య భారత్ డిమాండ్**



తిరుపతి సిటీ,మేజర్ న్యూస్: ప్రపంచంలో అతిపెద్ద సమస్యగా ఉన్న నిరుద్యోగ సమస్యకు ఉద్యో గ చట్టం సిద్ధాంతం అమలు ఒకటే మార్గమని, ఆంధ్రప్రదేశ్ లో ప్రతి నిరు ద్యోగికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని భారతీయ దేశభక్తుల ఐక్యవేదిక అధ్యక్షుడు అధ్యక్షుడు,న్యాయవాది పోతులూరి మాసుమయ్య అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నో ఏళ్లుగా నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ఉద్యోగ చట్టం సిద్ధాంతాన్ని అమలు చేయాలని కోరుతున్న పట్టించుకోలేదన్నారు.గత ఎన్నికల్లో పుంగనూరు నియోజకవర్గంలో నుండి కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ మురళి యాదవ్ ప్రభుత్వ ఉద్యోగ చట్టం సిద్ధాంతం గురించి బీహార్ నేత తేజస్వి యాదవ్ కు చెప్పడంతో వారు ఉద్యోగ చట్టం సిద్ధాంతాన్ని ఎన్నికల హామీలలో ఏర్పాటు చేసుకొని,అధికారంలోకి వచ్చాక ప్రతి నిరుద్యోగికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. వారు ఎన్నికలలో గెలుపొందాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సుధాకర్,విక్రమ్ రాథోడ్, రాజు,సౌందర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి బ్యాంక్ రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** పాకాల డి సి సి బ్యాంక్ నందు మండల పరిధిలోని రైతులు తమ తగిన దస్త్రా వేజులతో రుణాలు విరివిరిగా పొందవచ్చునని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము చైర్ పర్సన్ కృష్ణమనేని సావిత్రి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని ఎస్ టి లోన్, అదేవిధంగా హౌసింగ్ లోన్ కొంతమందికి మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రైతులకు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్స్ ఆనంద్, కిరణ్ కుమార్, మేనేజర్ చక్రవర్తి, సూపర్వైజర్ దొరస్వామి, సి ఈ ఓ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ పై అవగాహన



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** కమిషనర్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ మంగళగిరి వారి ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ పై బుధవారం తిరుపతి రూరల్ ఎక్సైజ్ కార్యాలయంలో వైన్స్, బార్ లైసెన్స్ దారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నరసా నాయుడు మాట్లాడుతూ లైసెన్స్ దారులకు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను ఇన్స్టాల్ చేయించి, ఈ యాప్ ద్వారా ప్రతి మద్యం సీసాను స్కాన్ చేసి ప్రతిరోజు అమ్మకాలు జరపాలని సూచించారు. అదేవిధంగా, కొనుగోల దారుడు కూడా యాప్ ద్వారా స్కాన్ చేసి ఆ మద్యం నకిలీదా, అసలుదా, ఎక్కడ తయారవుతుంది పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు అన్నారు. ఏదైనా సలహాలు సూచనలు కొరకు 9440902543 ఫోను కు కాల్ చేయవచ్చునని తెలియజేశారు.

# ముమ్మరంగా సాగుతున్న ధర్మరాజుల స్వామి దేవాలయం పనులు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పలువురు ముఖ్య నాయకుల చొరవతో మండలంలోని పార్టీ ముఖ్య నాయకుల సహకారంతో రూ.5.35 కోట్ల ( ఐదు కోట్ల ముప్పై ఐదు లక్షల రూపాయలు)తో కర్లగట్ట గ్రామంలో శ్రీ ద్రౌపతి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి దేవస్థానం దేవాలయ అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి అని, దేవాలయ అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలను సమన్వయ కమిటీ కన్వీనర్ ఆర్ చంద్రశేఖర్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి కారకులైన నారా చంద్రబాబు నాయుడుకు ఎప్పుడు కృతజ్ఞతగా ఉంటామని కర్లఘట్ట గ్రామస్తులు తెలిపారు.

# అనుమతులు లేకుండా బాణసంచా అమ్మరాదు



**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** మండలంలో అనుమతులు లేకుండా అనుమతులు లేకుండా బాణసంచా అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ భక్తవత్సలం అన్నారు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై పాత్రికేయులతో మాట్లాడుతూ తప్పనిసరిగా లైసెన్స్ దారులు బాణసంచా విక్రయించాలని అన్నారు బాణసంచా తల్లిదండ్రుల పర్యవేక్షణలోని పిల్లలు పేల్చాలని సూచించారు ప్రమాదాల నివారణకు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు బాణసంచా విక్రయాలు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని అన్నారు.

# విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



**ఏర్పేడు మేజర్‌న్యూస్ :** కోబాక గ్రామంకు చెందిన దుర్వాసన నాయుడు ఎస్ఆర్ పురం మండలం సచివాలయం దగ్గర యూరియా కోసం మోదుగులపాలెం దళితవాడకు చెందిన కూరం శ్రీరాములు , మరి కొంతమందిని ఆటోలో ఏర్పేడు మండలం నుంచి తీసుకువెళ్లాడు. దుర్వాసలు నాయుడుకు అక్కడ పొలాలు ఉండడంతో మోదుగులపాలెం దళితవాడ గ్రామస్తులను ఆటోలో తీసుకువెళ్లాడు మధ్యాహ్నం సమయం ఎస్ ఆర్ పురం సచివాలయం వద్ద కుళాయి వద్ద భోజనం తినేందుకు చేతులు కడుక్కునే నిమిత్తం కుళాయి వద్దకు వెళ్లిన కురం శ్రీరాములు విద్యుత్ షాక్ కు గురై పడిపోయాడు 108 అంబులెన్స్ వచ్చి కూరం శ్రీరాములు మృతి చెందినట్లు ధృవీకరించి వెళ్లిపోయారు. కోబాక గ్రామం నుంచి తన పని కోసం తీసుకువెళ్లిన దుర్వాసలు నాయుడు శ్రీరాములు మృతదేహాన్ని నేరుగా స్వగ్రామానికి తీసుకువచ్చి మృతుడి ఇంటి వద్ద వదిలి వెళ్లాడు మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీపద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికిరెడ్ క్రాస్ సంస్థ కార్యదర్శి డా. ప్రతీత్ హాజరై విద్యార్థులకు సీపీఆర్ విధానంపై సమగ్రంగా అవగాహన కల్పించారు. సిపిఆర్ ఏ సమయంలో చేయాలో లైవ్ డెమో తో పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా ట్రెజరర్ జి.వి. సుబ్బారావు, సి. శివ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం. పద్మావతమ్మ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సొంత నిధులతో పాఠశాల ప్రార్థన మందిరం నిర్మాణం

**- సొంత నిధులతో నిర్మించిన షెడ్డును తల్లిదండ్రులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే**





**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంలోని నరహరి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రార్థన సమావేశం కోసం సొంత నిధులతో జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా నిర్మించిన షెడ్డును ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, వారి తల్లిదండ్రులు రజని, గ ల చెన్నకేశవుల నాయుడుతో కలిసి ప్రారంభించారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేను పుట్టిన మండలం, మా నాన్న చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల కోరిక మేరకు ఇదివరకే నీటి సౌకర్యం కల్పించడం జరిగిందని, తల్లిదండ్రుల పేరుతో ప్రార్థన సమావేశం నిర్వహించడానికి ప్రత్యేక షెడ్డు ప్రస్తుతం నిర్మించినట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో కూటమి ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలు కల్పిస్తోందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన భౌతిక, రసాయన శాస్త్ర ప్రయోగశాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రయోగశాలలో పరికరాలను ఆసక్తిగా తిలకించి విద్యార్థులతో మాట్లాడారు. అంతకుముందు గుడిపాలలోని డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే, స్థానిక నాయకులు పూలమాల వేశారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, చిత్తూరు పార్లమెంటు అధ్యక్షుడు సీఆర్ రాజన్, ఎమ్మెల్యే సోదరుడు గురజాల జీవన్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, ఎంపీడీవో శిరీష, హెచ్ఎం దుర్వాసులు, మండలం పార్టీ అధ్యక్షుడు సుబ్బానాయుడు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద సందేశాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

**- సెట్విన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి యశ్వంత్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్వామి వివేకానంద సందేశాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోని "ఉత్సాహంగా ఉల్లాసంగా" యువజనోత్సవాలు విజయవంతం చేయాలని సెట్విన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి పి యశ్వంత్ తెలిపారు. సెట్విన్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, చిత్తూరు వారు జిల్లాలోని ఆర్ వి ఎస్ నగర్ నందు గల ఎస్ వి సెట్ కాలేజి నందు రాష్ట్ర యువజన శాఖ విజయవాడ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాస్థాయి యువజన ఉత్సవాల కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి మాట్లాడుతూ రాష్ట్ర యువజన సర్వీసు శాఖ వారు నిర్వహిస్తున్న యువజనోత్సవాల కార్యక్రమాలన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లాలోని యువతీ యువకులను కోరారు. మేనేజర్ కే మోహన్ కుమార్ మాట్లాడుతూ యువ దినోత్సవ కార్యక్రమం యువతలో సృజనాత్మకత, ప్రతిభ, సమిష్టి భావం, దేశభక్తి, సామాజిక భద్రత, నాయకత్వ లక్షణాలు,



మెరుగుపరడానికి దోహదపడుతుందని అంతేగాక మనుగడలో లేక అంతరించిపోతున్న సాంప్రదాయ సాంస్కృతిక కళలు, భావితరాల వారికి అందించడానికి నేటి యువత ముందుకు రావాలని కోరారు. సాంఘిక సంక్షేమ శాఖ డిడివిక్రాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... నేటి యువత స్వామి వివేకానంద వారి సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని యోగ, మెడిటేషన్ వంటివి ప్రతిరోజు వారి రోజువారి దినచర్యలో అలవర్చుకోవాలన్నారు. ప్రదీప్ కుమార్ నెహ్రూ యువ కేంద్రం, మేరా యువ భారత్ అధికారి, చిత్తూరు వారు మాట్లాడుతూ జిల్లాలోని యువతీ యువకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారు అమలు చేస్తున్న ఉత్సాహంగా ఉల్లాసంగా యువజనోత్సవాల పోటీలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. బాలాజీ, చిత్తూరు జిల్లా క్రీడా శాఖ అధికారి, మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతి, యువకుల కోసం సెట్విన్ మరియు నెహ్రూ యువ కేంద్రం మేరా యువ భారత్ వారు కలసి జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జానపద నృత్యాలు, జానపద గేయాలు, చిత్రలేఖనం, కథత్మక వ్యాసాలు వంటి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, జ్ఞాపికలు, ప్రశాంశ పత్రములు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ వి సెట్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్, పశుసంవర్ధక శాఖ జెడి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం జీవితం నేటి తరం యువతకు ఆదర్శం

**- ఇంపాక్ట్ రీజినల్ ప్రెసిడెంట్ తహసున్నిసా బేగం**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** అత్యంత సామాన్య కుటుంబం నుంచి జీవితాన్ని ప్రారంభించి.. భారతదేశ అత్యున్నత రాష్ట్రపతి పదవి చేపట్టడంతో పాటు రక్షణ రంగంలో మిస్సైల్ మెన్‌గా గుర్తింపు పొందిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం నేటి తరం యువతకు ఎంతో ఆదర్శం అని ఇంపాక్ట్ రీజినల్ ప్రెసిడెంట్ తహసున్నిసా బేగం అన్నారు. డాక్టర్ అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని, చంద్రగిరి బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో వే ఫౌండేషన్ ఏర్పాటు చేసిన అబ్దుల్ కలాం విగ్రహానికి మండల విద్యాధికారిణి లలిత కుమారి, వెంకట రమణారెడ్డి, వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. పైడి అంకయ్య, ఇంపాక్ట్ రీజినల్ క్లబ్ ప్రెసిడెంట్ తహసున్నిసా బేగం పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డా. పైడి అంకయ్య మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో ప్రత్యేకంగా ఈ ప్రాంగణంలోనే ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రతిరోజు ఆయన విగ్రహాన్ని చూసినప్పుడల్లా ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాం జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. నేటితరం విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు. ప్రస్తుత సమాజాన్ని పట్టి పీడిస్తున్న మాదకద్రవ్యాలను తరిమికొట్టాల్సిన గురుతర బాధ్యత విద్యార్థి లోకం పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ రీజినల్ ప్రెసిడెంట్ తహసున్నిసా బేగం, ఇంపాక్ట్ ట్రైనర్ మాధవి, నల్లం నరేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సోషల్ ఆడిట్ నివేదిక పై సమీక్ష సమావేశం



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** సోషల్ ఆడిట్ నివేదిక పై సమీక్ష సమావేశం బుధవారం కన్నన్ జూనియర్ కళాశాల చిత్తూరు నందు సామాజిక తనిఖీ ప్రజావేదిక వారి ఆధ్వర్యంలో గత విద్యా సంవత్సరం నిర్వహించిన సోషల్ ఆడిట్ నివేదికను సమర్పించారు. గత విద్యా సంవత్సరం నందు సామాజిక తనిఖీ ప్రజావేదిక వారు 58 పాఠశాలలకు వెళ్లి సమగ్ర శిక్ష పీఎం పోషన్ పై ఆడిట్ నిర్వహించారు. ఆడిట్ రిపోర్టును 11 మంది రిసోర్స్ పర్సన్స్ చదివి వినిపించారు. జిల్లా లోని 58 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు ఇందులో కేజీబీవీ పాఠశాలలు కూడా కలవు. ఈ సమావేశానికి సమగ్ర శిక్షా ఏవో గుజ్జా నాగరాజు సెక్టోరియల్ అధికారి సమగ్రశిక్షా సిబ్బంది పాల్గొన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ పాఠశాల రికార్డుల పరిశీలనపై చర్చించారు. మౌలిక సదుపాయాలు గురించి చర్చించడం జరిగింది. ఆడిట్ రిపోర్టునందు సూచించిన విషయాలను గుర్తించి సరి చేసుకోవాలని తెలియజేసారు.

# మహిళలకు క్యాన్సర్ పై అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** జన శిక్షణ సంస్థ టాటా కేర్ ఇన్స్టిట్యూట్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జన శిక్షణ కార్యాలయంలో మహిళలకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టాటా క్యాన్సర్ వైద్యులు డాక్టర్ ఎం మోహన్ రెడ్డి డాక్టర్ బి సుధాకర్ రెడ్డి హాజరై మహిళలకు క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. ఇందులో సుమారు వందమంది మహిళలు పాల్గొని క్యాన్సర్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో అనంత పద్మనాభం, ఏపీవో పాల్గొన్నారు.

## కలాం కలలు నేటి యువతతోనే సాధ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** దేశం గర్వించేలా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం కళలను నిజం చేసే శక్తి నేటి యువతలోనే ఉందని తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి ఉద్ఘటించారు. మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి బుధవారం స్ప్రింగ్ డేల్ పబ్లిక్ స్కూల్లో తిరుపతి సిటీ చాంబర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తూడా ఛైర్మన్, టీటీడీ బోర్డు సభ్యులు సి.దివాకర్ రెడ్డి, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్, ప్రొఫెసర్ ఉమ వెన్నం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. స్కూల్ విద్యార్థులు కలాం మాస్కులతో ప్రదర్శించారు. తుడా చైర్మన్ మాట్లాడుతూ కలాం చూపిన నిరాడంబర జీవితాన్ని, దేశం పట్ల ఆయన అంకితభావాన్ని గుర్తు చేశారు. విద్యార్థులందరూ కలాం మాస్కులు కేవలం ముసుగులు కాదని, భవిష్యత్తులో దేశం పట్ల మీరు వహించబోయే బాధ్యతలకు చిహ్నాలని తెలిపారు. విసి మాట్లాడుతూ కలాం కోరుకున్న విధంగా ఆయనను కేవలం రాష్ట్రపతిగా కాకుండా, ఒక ఉత్తమ ఉపాధ్యాయుడుగా గుర్తుంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. జ్ఞానం కోసం తపన, ఆత్మవిశ్వాసం, నిజాయితీతో కూడిన సమగ్రత మూడు ముఖ్య మంత్రాలను విద్యార్థులు తమ జీవితాల్లో పాటించాలని కోరారు. అలాగే, స్త్రీ విద్యకు కలాం ఇచ్చిన ప్రాధాన్యతను వివరిస్తూ, ఆడపిల్లలు ఆకాశమే హద్దుగా భావించి ముందుకు సాగాలని ప్రోత్సహించారు. తిరుపతి సిటీ ఛాంబర్ అధ్యక్షుడు ఆయుబ్ ఖాన్, వ్యవస్థాపక కార్యదర్శి వై.షణ్ముగం మాట్లాడుతూ డా.కలాం జయంతి వేడుకలు విద్యార్థుల్లో జాతీయత, విజ్ఞాన



స్ఫూర్తిని నింపి, మరపురాని సందేశాన్ని అందించారు. ఛాంబర్ ద్వారా గత 28 సంవత్సరాలుగా సమాజ అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. అనంతరం తుడా చైర్మన్ డాక్టర్ సి దివాకర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అనురాధ, సాంబశివా రెడ్డి, విశ్రాంత ప్రొఫెసర్లు కరుణానిధి, స్వరాజ్యాలక్ష్మి, స్టాన్లీ జయ కుమార్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## నెట్‌బాల్ క్రీడలో రాష్ట్రస్థాయికి ఎంపికైన బృందావన్ విద్యార్థులు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నెట్‌బాల్ క్రీడలో చిత్తూరు నగరం స్థానిక సంతపేట నందు గల బృందావన్ సీనియర్ సెకండరీ కాలేజ్ విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలలో నెగ్గి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు బృందావన్ పాఠశాల కరస్పాండెంట్ శైలజా కుమారి బుధవారం మీడియా సమావేశంలో తెలిపారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి నందు గల జడ్పీ హైస్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి నెట్ బాల్ పోటీలలో బృందావన్ సీనియర్ సెకండరీ కాలేజ్ విద్యార్థులు కే వైష్ణవ రెడ్డి, డిరజ్ విఘ్నేష్ చౌదరి రాష్ట్రస్థాయికి ఎంపిక అవ్వడం జరిగిందని తెలిపారు. నెట్ బాల్ క్రీడలో దాదాపు 20 పాఠశాలల నుంచి 200 మంది విద్యార్థులు పోటీలో పాల్గొనడం జరిగిందని, క్లిష్ట మైన ఈ పోటీలలో తమ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక అవ్వడం చాలా అభినందనీయ మని చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు బి.మురళి, టీ.బేబీ రాజ్ పాల్గొన్నారు.



### గూగుల్ రాకతో వైజాగ్

## ఏఐ సిటీగా రూపాంతరం కానుంది

**ఏపీకి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్**
**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గూగుల్ రాకతో వైజాగ్ ఎఐ సిటీగా రూపాంతరం కానుందని, ఏపీకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బ్రాండ్ అంబాసిడర్ అని.. నాడు హైదరాబాదును సాఫ్ట్వేర్ రంగంలో ప్రపంచ స్థాయిలో నిలబెట్టారు.. నేడు ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంను ప్రపంచ స్థాయి నగరంగా నిలబెట్టేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. విశాఖపట్నంలో ఒక గిగావాట్ హైపర్స్కల్ డేటా సెంటర్ క్యాంపస్ ను అభివృద్ధి చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడంపై బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గూగుల్ రాకతో వైజాగ్ ఎఐ సిటీగా రూపాంతరం చెందుతుందన్నారు. రాష్ట్రానికి భారీ ఆదాయంతో పాటు యువతకు 1.88 లక్షల ఉద్యోగావకాశాలు వస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం చొరవతో, వైజాగ్‌లో ఏర్పాటు చేస్తున్న ఏఐ సిటీకి దాదాపు 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుందని, ఆసియాలో గూగుల్ చేపట్టిన అతిపెద్ద ప్రాజెక్టులలో ఒకటిగా విశాఖపట్నం నిలుస్తుందన్నారు. పెట్టుబడులకు రాష్ట్రం ఒక స్వర్గధామంగా మారుతోందని.. వైజాగ్ లో 1 గిగావాట్టు సామర్థ్యంతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయడం, భారతదేశాన్ని డిజిటల్ పవర్ హౌస్ మార్చే దిశగా తొలి అడుగు పడిందన్నారు. ప్రభుత్వ అంచనా ప్రకారం, ఈ ప్రాజెక్ట్ 2028-2032కాలంలో సగటున సంవత్సరానికి రూ.10,518 కోట్ల జీఎస్డీపీ వాటాతో పాటు సుమారు 1,88,220 ఉద్యోగాలను సృష్టిస్తుందన్నారు. గూగుల్ క్లౌడ్ ఆధారిత ఉత్పత్తుల ద్వారా సంవత్సరానికి రూ.9,553 కోట్ల అదనపు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. మొత్తం ఐదేళ్ళలో సుమారు రూ.47,720 కోట్ల ఆర్థిక లక్ష్యాన్ని చేరుకోనుందని.. సీఎం చంద్రబాబు బ్రాండింగ్, మంత్రి లోకేష్ నిరంతర కృషితో గూగుల్ 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి విశాఖకు వచ్చిందన్నారు. దేశంలో సురక్షిత నగరాల్లో ఒకటిగా గుర్తింపు తెచ్చుకున్న గ్రేటర్ విశాఖపట్నం.. ఇప్పుడు ఐటీ, డేటా సిటీ నగరంగా రూపాంతరం కానుందని ఎమ్మెల్యే తెలిపారు.

## హోరా హోరీగా అంతర్ కళాశాల క్రీడా పోటీలు







**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** తారకరామా స్టేడియం వేదికగా ఎస్వీయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో ఉమెన్ అంతర్ కళాశాలల క్రీడా పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ టోర్నమెంటులో యూనివర్సిటీ పరిధిలోని 30 కళాశాల నుంచి 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. రెండు రోజులు పాటు జరిగిన క్రీడా పోటీలలో వాలీబాల్, బాస్కెట్ బాల్, బాల్ బ్యాడ్మింటన్, టెక్నిక్ హైట్ కోకో, కబడ్డీ పోటీలలో పలు కళాశాలకు చెందిన జట్లు గెలుపొందాయి. ప్రశాంత వాతావరణంలో ఈ పోటీలు విజయవంతంగా ముగిశాయి. కార్యక్రమంలో గెలుపొందిన జట్లకు ఎస్వియు రిజిస్టర్ ప్రొఫెసర్ భూపతి నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.శివ శంకర్ రెడ్డి, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి భాస్కర్ రెడ్డి హాజరై విజేతలగా నిలిచిన కబ్బడి, కోకో విన్నర్స్‌కు బహుమతులను మెడల్స్‌ను అందజేశారు.

## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

**గంగాధర నెల్లూరు నియోజకవర్గం :**
1.గంగాధర నెల్లూరు

**సూళ్లూరుపేట నియోజకవర్గం :**
1.నాయుడుపేట

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## రెండు వాహనాలతో సహా 15 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**ఎర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** రెండు వాహనాలతో సహా 15 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు భాకరాపేట రేంజ్ అటవీక్షేత్రాధికారి ఎన్.వెంకటరమణ తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణా అవుతోందని అందిన రహస్య సమాచారం మేరకు భాకరాపేట రేంజ్ అటవీ సిబ్బందితో కలసి ఎర్రావారి పాలెం మండలం బోడేవాండ్ల పల్లి సమీపంలో టవేరా వాహనంలో 10ఎర్రచందనం దొంగలను తరలించడానికి సిద్ధంగా ఉంచగా అదుపులోకి తీసుకోవడం జరిగింది అన్నారు. అలాగే చిన్నగొట్టిగల్లు మండలం, వలసారెడ్డి గారి పల్లి సమీపంలో టాటా విస్టా కారులో 5 ఎర్రచందనం దుంగలను తరలించడానికి సిద్ధంగా ఉంచగా వాటిని కూడా అదుపులోకి తీసుకోవడం జరిగింది అన్నారు. అటవీ శాఖ సిబ్బందిని చూసి స్మగ్లర్లు పారిపోవడం జరిగిందన్నారు. స్మగ్లర్ల కోసం గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. 15 ఎర్రచందన దుంగలు, 2 కార్లతో సహా వాటి విలువ సుమారు రూ.25లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బిఓలు వై.రాజేష్ కుమార్, ఎం.నదాశివయ్య, సి.ప్రదీప్ చంద్, సి.రవి, జె.బి.నిఖిల్, డ్రైవర్లు హెచ్.శంకర్, ఎన్.రోహిత్, ప్రొటెక్షన్ వాచర్లు తదితరులు పాల్గొన్నారు.



ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232




## సుస్థిర ఆదాయాన్ని సమకూర్చుకోవాలి : ఎంపీడీఓ

**వాకాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పంచాయతీలలో సుస్థిర ఆదాయ వనరులను సమకూర్చుకోవాలని వాకాడు ఎంపీడీవో సాయి ప్రసాద్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణం స్త్రీ శక్తి భవనంలో చివరి రోజు సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయితీ పరిధిలో ఉన్న ఆదాయ వనరులను పెంపొందించుకొని అభివృద్ధి సాధించాలని సూచించారు, ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు పంచాయతీ పాలకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, సుస్థిర ఆర్థిక వనరులు వేటి ద్వారా సమకూర్చుకోవలసినది అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సురేష్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, సర్పంచులు నల్లారెడ్డి అనిల్ కుమార్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సమీక్ష సమావేశం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి ఉపాధి హామీ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో పలమనేరు ఏపీడి ధనలక్ష్మి బుధవారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ ధనలక్ష్మి మాట్లాడుతూ క్షేత్రస్థాయి సిబ్బంది ఈ కెవైసీ నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మురుగేషన్, కార్యాలయ సిబ్బంది భాస్కర్, హరి , క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావద్దు



**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కారాదని, సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని టూ టౌన్ సీఐ నెట్టికంటయ్య తెలిపారు. బుధవారం నగరం లోని బివిఎస్ కన్నన్ కళాశాల లో విద్యార్థులకు సైబర్ నేరాలపట్ల అవగాహనతో పాటు, మత్తు పదార్థాల వినియోగం, సోషల్ మీడియా విద్యార్థుల జీవితాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు విద్యా దశలో విద్య తప్ప ఇతర చెడు వ్యసనాల పై దృష్టి సారించరాదని, నేటి బాలలే రేపటి పౌరులు లేని భారత దేశ అభివృద్ధి విద్యార్థుల చేతిలో ఉందని, ప్రతి విద్యార్థి ఉత్తమ పౌరుడు గా మెలిగి, దేశ అభివృద్ధికి దోహదపడాలని తెలిపారు.

## చిత్రలేఖనం పోటీలలో ఎంజీఎం విద్యార్థుల ప్రతిభ

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** ఎంజీఎం కాలేజ్ లో డ్రాయింగ్ కాంపిటీషన్ లో విద్యార్థులు వేసిన చిత్రలేఖనం ద్వారా ఎంపిక కార్యక్రమం జరిగింది. ఈ ఎంపికలో టీ.లిఖిత జూనియర్ ఎంపీసీ డబల్ ఐకాన్ మొదటి బహుమతి గెల్చుకుంది. కే.ధనుశ్రీ సీనియర్ బైపిసి రెండో బహుమతి, వి. మీనాక్షి జూనియర్ ఎంఈసి మూడవ బహుమతి గెలుచుకున్నారు. ఈ బహుమతులను ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు ఐశ్వర్య చేతులు మీదుగా అందజేశారు. ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు ఐశ్వర్య మాట్లాడుతూ ముందు ముందు మరెన్నో బహుమతులు మీరు అందుకోవాలని దానికి కావాల్సిన మేధా సంపత్తిని మీరు పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ గుడ్లూరు ఐశ్వర్య , కాలేజీ ప్రిన్సిపల్ వి ఎస్ రత్నం, న్యాయ నిర్ణేయతలు పాల్గొన్నారు.




## మగువల ఆభరణాలకు చిరునామా.."శ్రీ బాలాజీ ఫ్యాషన్ జ్యువలరీ"

**- తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి**

**తిరుపతి సిటీ, మేజర్ న్యూస్:** అన్ని రకాల శుభకార్యాలకు మగువలకు సరిపడే ఇమిటేషన్ గోల్డ్ ఆభరణాలకు చిరునామా "శ్రీ బాలాజీ ఫ్యాషన్స్ జ్యువలరీ"అని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక తీర్థకట్ట వీధిలోని శ్రీ బాలాజీ ఫ్యాషన్ జ్యువలరీ షోరూమ్ ను ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి,జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ..సమాజంలో వస్తున్న ఆధునిక టెక్నాలజీ సరికొత్త డిజైనర్ ఆభరణాలు తో కూడిన జువెలర్స్ ని తిరుపతి ప్రజలకు అందుబాటులోకి తేవడం సంతోషకరమన్నారు.నేడు ఆకాశాన్ని అంటుతున్న బంగారు ధరలు నేపథ్యంలో బంగారం ఏమాత్రం తీసుకపోని ఆభరణాలను ఒక ఒక గ్రామ్ గోల్డ్ తో సరికొత్త డిజైన్లలో దర్శనమిస్తున్నాయని తెలిపారు.ఇది అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సరసమైన ధరలలో అందమైన ఆభరణాలు లభిస్తాయని ఆయన అన్నారు..ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అనంతరం షోరూమ్ అధినేత గిరి మాట్లాడుతూ సరికొత్త డిజైన్లతో కూడిన నాణ్యమైన,నమ్మకమైన అందాన్ని రెట్టింపు చేసే స్థాయిలో తమ షోరూమ్ లో ఆభరణాలు లభిస్తాయని తెలిపారు.వేలుకు పెట్టుకునే రింగ్ నుంచి నడుముకు పెట్టుకునే వడ్డానం వరకు అన్ని రకాల ఆభరణాలు తమ దగ్గర మహిళలకు లభిస్తాయని అన్నారు.ఆభరణాల ప్రారంభ ధర 500 రూపాయల



నుండి 30 వేల రూపాయల వరకు లభిస్తాయన్నారు. అంతేకాకుండా అన్ని శుభకార్యాలకు అవసరమైన సరికొత్త ఆభరణాలు రోజు బాడుగకు 20వేల నుండి నుంచి 50వేల రూపాయల వరకు బాడుగకు అందించనున్నట్లు ఆయన వివరించారు.ఈ అవకాశాన్ని నగరానికి చెందిన మహిళలే కాకుండా,ఉమ్మడి చిత్తూరు జిల్లా మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిద్దు రాయల్,సురేష్,పొన్నాల చంద్ర,ప్రవీణ్ రాయల్,కటారి మోహన్,తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి ఉద్యమం

**- కోటి సంతకాల సేకరణ లో భాగంగా ర్యాలీలతో ప్రజా పోరాటం ప్రారంభం**




**కోట, మేజర్‌న్యూస్:** మండలం జరుగుమల్లి, కొత్త పాలెం పంచాయతీ లలో గత వైఎస్ఆర్‌పి ప్రభుత్వం నిర్మించిన ప్రభుత్వమెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా బుధ వారం జరుగు మల్లి, కొత్తపాలెం పంచాయతీలలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని జరుగుమల్లి గ్రామంలో ఉలస కస్తూరయ్యా యాదవ్, కొత్తపాలెం పంచాయతీలో హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరీగా మురళీధర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సాగిస్తున్న అరాచకాలు, అన్యాయాలతో పాటు వైద్య విద్యను పేద ప్రజలకు దూరం చేసే విధానాన్ని ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు వైద్య విద్యను అందించాలనేట టువం టి సదుద్దేశంతో స్వాతంత్రం వచ్చినప్పటి నుండి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేంతవరకు 12 కాలేజీలు మాత్రమే రాష్ట్రంలో ఉంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మరో 17 మెడి కల్ కాలేజీలను తీసుకురావడం వాటిలో ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి చేసి.. మిగిలిన 12 మెడికల్ కాలేజీలలు నిర్మాణ దశలో ఉన్న సమ యంలో కూటమి ప్రభుత్వం కక్షగట్టి పిపిపి విధానంలో ప్రైవేటీకరణకు పూనుకోవడంతో మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరించాలన్న నిర్ణయాన్ని రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భారీ స్థాయిలో ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించింది. ఈ నేపథ్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్ర మం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామ సచివాలయాల స్థాయిలో పార్టీ కార్యకర్తలు నాయకులు ముం దుకు వచ్చి సంతకాలు సేకరించారు. ప్రజల ఆరోగ్యం మన హక్కుని దానిని మార్కెట్ చేయడం అన్యాయమని ... మురళీధర్ విద్య, వైద్య రంగాలు ప్రజాసేవలుగా కొనసాగాలని వారు పునరుద్ఘాటిం చారు. పేదలకు మెరుగైన వైద్యం ,నిరుపేద విద్యార్థులకు వైద్య విద్యను అందించే అవకాశం ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం దారుణం అన్నారు. ప్రతి పంచాయతీలో 500 నుంచి 600 మందిని కలిసి మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పగిస్తే తలెత్తే నష్టాలను మేరీగా మురళీధర్ వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, మాజీ జడ్పిటిసి ఉప్పల ప్రసాద్ గౌడ్, రాజీవ్ రామ్ రెడ్డి ,నేదురు మల్లి హరీష్ రెడ్డి, దేవా రెడ్డి నాగూర్ రెడ్డి, నరమాల వెంకటరమణయ్య, శశిధర్ రెడ్డి, కొత్తపాలెం సర్పంచ్ బందెల ప్రసన్న, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి పాముల సురేంద్ర, గూడూరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ లోకేష్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ నారాయణరావు, యువ నాయకులు చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి, కనుపూర్ జగదీష్, వైసిపి మహిళా నాయకురాలు షేక్ రేష్మ ,వైసిపి నాయకులు, వివిధ అను బంధ సంస్థల నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలపై రాజీ లేని పోరాటాలు చేయాలి

**- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు శ్రీకారం చుట్టండి - ఏఐటియుసి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి ఏఐటియుసి నియోజకవర్గం సమితి సమావేశం రేణిగుంట ఆఫీసులో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, కేతరి రాధాకృష్ణ, నియోజకవర్గం గౌరవా అధ్యక్షులు వైయస్ మణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కేతరి రాధాకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ మున్సిపల్ కార్పొరేషన్ నగర పంచాయతీల్లో గత రెండు సంవత్సరాలుగా మరణించిన రిటైర్డ్ అయినటువంటి కార్మికులకు స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఔట్సోర్సింగ్ విధానంలో విధుల్లోకి తీసుకోవాలి 12 వ పి ఆర్ సి ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మధ్యంతర భృతి 30 శాతం ఇవ్వాలి 2011 నుంచి జనగణ జరగనందున అలాగే ప్రాంతాలు విస్తీర్ణ పెరిగినందున ఆయా మున్సిపల్ కార్పొరేషన్ నగర పంచాయతీలో పెరిగిన జనాభా కనుగుణంగా కార్మికుల సంఖ్య ను పెంచాలి డైలీ వేజ్ కార్మికులను అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ గా తీసుకోవాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూనే 'పర్మినెంట్ కార్మికులపెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి ప్రస్తుతం మున్సిపల్ కార్మికుల కు సంబంధించిఉన్న బ్యాంకు ఖాతాలను బలవంతంగా యాక్సిస్ బ్యాంకు లోకి మార్చొని అలాగే కార్మికులపై ఒత్తిడి తెస్తున్న మున్సిపల్ కమిషనర్లపై చర్యలు చేపట్టాలని ఏడో తేదీ 12వ నెల 2023 న వాటి ప్రభుత్వాలలో జరిగిన




మున్సిపల్ సమ్మె విరమణ ఒప్పందాలలో భాగంగా వర్క్స్ ఆఫ్ నేచర్ వంటి ప్రస్తుత పని చేస్తున్న ఇంజనీరింగ్ ఆఫీస్ సిబ్బంది స్కూల్ స్వీపర్స్ వారికి వేతనాలు పెంచాలి చెల్లింపులు చేపట్టాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు సమరశీల పోరాటాలకు శ్రీకారం చుట్టాలని .. 44 కార్మిక చట్టాలు రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను 44 కార్మిక చట్టాలు రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికుల లో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కార్తీక్, కార్యదర్శి తొండు మల్లికార్జున్, సమితి సభ్యులు తొన్నటి రమేష్, రేణిగుంట పంచాయతీ సభ్యులు రమణ భవన నిర్మాణ కార్మికులు సెల్వ ఆటో యూనియన్ నాయకులు పాండు సివిల్ సప్లై యూనియన్ నాయకులు బాలాజీ స్ట్రీట్ వండర్స్ నాయకులు జనార్దన్ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు శశికళ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎస్వీ మెడికల్ ఆశాల నందు ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం బుధవారం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఐఏఎస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అభివృద్ధి కమిటీ కో చైర్మెన్ ఆరని శ్రీనివాసులు శాసనసభ్యులు తిరుపతి, కన్వీనర్ అండ్ మెంబర్ డాక్టర్ జి ప్రమీల దేవి, సూపరింటెండెంట్ ప్రసూతి వైద్యశాల వైద్యశాల తిరుపతి అభివృద్ధి కమిటీ మెంబర్స్ డాక్టర్ రవి ప్రభు ప్రిన్సిపాల్ ఎస్ వి మెడికల్ కాలేజ్ తిరుపతి, శివరాం రెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డాక్టర్ ఆనంద్ మూర్తి వైద్య సేవల సమన్వయ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ జిల్లా వైద్య శాఖ ఆరోగ్య అధికారి లక్ష్మీపతి కాజా మొహిద్దిన్ కరణం సందీప్ డాక్టర్ ఆర్ఆర్ రెడ్డి సి ఎస్ ఆర్ ఎమ్ ఓ పైవారు హాజరయ్యారు ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలకు సంబంధించి వసతులు కల్పనలో వైద్య సేవలు మెరుగుపరచడంలో పలు కీలక విషయాలపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఈ సమావేశంలో అభివృద్ధి పనులు ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల అభివృద్ధికి కోటి 30 లక్షల రూపాయలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలపడం జరిగింది

1. విద్యుత్ అంతరాయాల్ని నివారించడానికి జనరేటర్స్ ఆటోమేటిక్ సిస్టం ఏర్పాటు చేయడానికి 11 లక్షలు మంజూరు చేయడం జరిగింది
2. ప్రస్తుత ఆస్పత్రి నుంచి రుయా ఆసుపత్రికి రోగులను తిప్పుట కొరకు ఎలక్ట్రిక్ వెహికల్ కలెక్టర్ ఫండ్స్ ద్వారా మంజూరు చేయడం జరిగింది
3. ప్రసూతి ఆసుపత్రి వెలుపల రోగులు యొక్క సహాయకులు కూర్చునుటకు 25 సిమెంట్ బెంచీలు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది
4. ప్రభుత్వ ప్రకృతి వైద్యశాల ఆవరణంలో రోగుల 20 లక్షలతో



మరుగుదొడ్లు నిర్మించుటకు ఆమోదం తెలపడం జరిగింది
5. ప్రసూతి వైద్యశాల ముందు భాగం నందు సీసీ రోడ్డు నిర్మాణం కొరకు ఆమోదం తెలపడం జరిగింది
6. ప్రస్తుత వైద్యశాల పార్కింగ్ ఏరియా నందు సిమెంట్ ఇటుకలు ఏర్పాటు చేయుటకు ఆమోదం తెలపడం జరిగింది
7. ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల నందు రక్త పరీక్షలు మెరుగ్గా నిర్వహించుటకు 17 లక్షల రూపాయలతో పూర్తిస్థాయి ఆటోమేటిక్ అనలైజర్ మంజూరు చేయడం జరిగింది
8. గర్భిణీ మహిళలకు వైద్య సేవలు నిర్వహించడానికి 4 లక్షల రూపాయలతో నాలుగు ఎన్ఎస్టి మిషన్స్ మంజూరు చేయడం జరిగింది
9. ప్రసూతి ఆసుపత్రి ఆవరణంలో వ్యర్థాలను ఉంచుటకు మునిసిపాలిటీ నిధుల ద్వారా డంపింగ్ యార్డ్ నిర్మాణం కొరకు తెలపడం జరిగింది.
10. ప్రసూతి ఆసుపత్రి నందు బెడ్ షీట్స్ మరియు రోగులు యొక్క వస్త్రాలు శుభ్రపరచుట కొరకు 10 లక్షల రూపాయలతో లాండ్రీ మిషన్ మంజూరు చేయడం జరిగింది.
11. ప్రసూతి ఆసుపత్రి ఆవరణంలో రోగుల సహాయకులు ప్రతిరోజు తిరుమల తిరుపతి దేవస్థానం దాతలు ఉచిత అన్నదానాలు నిర్వహిస్తుంటారు. ఎండా వానా సమయంలో ఆహారాన్ని స్వీకరించడానికి వడ్డించడానికి ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో 7. 75 లక్షలతో శాశ్వత షెడ్డు నిర్మాణం కొరకు మంజూరు చేయడం జరిగింది
12. ప్రసూతి ఆసుపత్రి ఆవరణంలో రోడ్డుకి ఇరువైపులా ఐరన్ రైలింగ్( గేట్లు) ఏర్పాటు కొరకు 10 లక్షలు మంజూరు చేయడం జరిగింది.
13. 25 వీల్ చైర్లు, 10 స్ట్రేచేర్స్ కొనుగోలుకు నాలుగు లక్షలు మంజూరు చేయడం

జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ , శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసం పై నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలియజేశారు.

## జయరామరెడ్డి ని సన్మానించిన డిప్యూటీ మేయర్

**తిరుపతి, మేజర్ న్యూస్:** రాష్ట్ర కనీస వేతనాల సంఘం డైరెక్టర్ గా నియమితులైన జయరామరెడ్డిని తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ శాలువతో ఘనంగా ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ ఆర్.సి మునికృష్ణను



రాష్ట్ర కనీస వేతనాల మండలి డైరెక్టర్ జయరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జయరామిరెడ్డిని సన్మానించారు. ఆయనకు అభినందనలు తెలిపిన వారిలో రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, టిడిపి బీసీ సెల్ నాయకులు సుబ్బు యాదవ్, రవితేజ నాయుడు గంజి సుధాకర్ రెడ్డి రమణ హేమంత్ బాలాజీ లు ఉన్నారు.

## లింగ వివక్ష నిర్మూలన పై భేటి బచావో - బేటి పడావో



**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** రొంపిచెర్ల క్రాస్ లోని హై స్కూల్ లో మండల ఆరోగ్య విద్యాధికారిని రాజేశ్వరి ఆధ్వర్యంలో లింగ వివక్ష నిర్మూలన పై- లింగ నిర్ధారణ పై, భేటి బచావో - బేటి పడావో అనే కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రతి బాలికు ఉన్నత చదువుకావాలని, మంచి అలవాట్లతో జాగ్రత్తగా ఉండాలని ,18 సం. నిండిన తరువాతనే పెళ్లి చేసుకోవాలని, వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని, రక్త హీనత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంచి పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. పిల్లలు దుర అలవాట్లుకు దూరం గా ఉండాలని కోరారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ అమ్మాణ్ణి, ఎం పి హెచ్ ఎస్ పంకజ,మహిళా పోలీసు శిరీష , ఎంఎల్ హెచ్పి సాయి పూజిత, లావణ్య ఆశాలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన రెస్కో డైరెక్టర్

**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డిని కుప్పం విద్యుత్ సహకార సంస్థ (రెస్కో) డైరెక్టర్ గా నియమితులైన చంద్రశేఖర్ రెడ్డి మరియు వీ.కోట నాయకులతో కలసి బుధవారం సన్మానించారు. వీ.కోట మండలం చింతల ఎల్లాగరం గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డిని రెస్కో డైరెక్టర్



గా ప్రభుత్వం నియమించింది. దీంతో పదవి రావడానికి దోహదం చేసిన స్థానిక ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. గతంలోనూ చంద్రశేఖర్ రెడ్డి రెస్కో డైరెక్టర్గా పనిచేసిన అనుభవం ఉండడంతో రైతుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు సూచించారు. అదేవిధంగా ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీ.కోట మండల నాయకులు రామచంద్ర నాయుడు, రంగనాథ్, రాంబాబు, సోమశేఖర్, సతీష్, లక్ష్మణ్,మురుగేష్, జనార్ధన్, కేశవ్ తదితరులున్నారు.

## APIIC ఇండస్ట్రీ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్ పోస్టర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు APIIC ఇండస్ట్రీ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ బుధవారం విడుదల చేసారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తిరుపతి జిల్లా పరిధిలో పరిశ్రమల ఆధునికీకరణ, పర్యావరణ పరిరక్షణ, పరిశ్రమల అభివృద్ధి శుభ్రత కార్యక్రమాలను ప్రోత్సహించే దిశగా APIIC ఇండస్ట్రీ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్ లో భాగంగా విస్తృత కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పరిశ్రమల వృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా సమానంగా ముందుకు సాగాలని అన్నారు. ఇందులో భాగంగా జిల్లా పరిధిలో పరిశ్రమల ఆధునికీకరణ, పర్యావరణ పరిరక్షణ, పరిశ్రమల అభివృద్ధి శుభ్రత కార్యక్రమాలను ప్రోత్సహించే దిశగా APIIC ఇండస్ట్రీ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్ ను అక్టోబర్ 15 నుండి నవంబర్ 15 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరిశ్రమలలో మౌలిక సదుపాయాల ఆధునీకరణ, స్థిరమైన అభివృద్ధి చర్యలు, పరిశ్రమలు ,పెట్టుబడుల ప్రోత్సాహ కార్యక్రమాలు, శుభ్రతపారిశుధ్య డ్రైవ్, మొక్కల నాటే కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా పరిశ్రమల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, శుభ్రమైన పారిశ్రామిక వాడలు స్థాపన, పెట్టుబడిదారుల సహకారం ద్వారా పరిశ్రమల వృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పరిశ్రమల అభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ చరణ్ రుద్రరాజు, నాగమల్లయ్య , రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## అపోలో టోటల్ హెల్త్‌లో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే వేడుకలు

**తవణంపల్లి, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గంలోని తవణంపల్లి మండలం, అరగొండలో ఉన్న అపోలో టోటల్ హెల్త్ కేంద్రంలో డెట్టాల్ బనేగా స్వస్థ ఇండియా – గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే 2025 వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని అపోలో ఫౌండేషన్ టోటల్ హెల్త్ ప్రోగ్రామ్ మరియు రికిట్ సంస్థ సంయుక్తంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పాఠశాలలు, సమాజ స్థాయిలో పరిశుభ్రత, నిరోధక ఆరోగ్యం, పర్యావరణ సంరక్షణపై అవగాహన కల్పించేందుకు నిర్వహించింది. కార్యక్రమానికి రికిట్ డైరెక్టర్ (ఎక్స్టెర్నల్ అఫైర్స్ అండ్ పార్టనర్‌షిప్స్) రవి భట్నాగర్, అపోలో ఫౌండేషన్ వైస్ చైర్‌పర్సన్ ఉపాసన కామినేని కొణిదెల నాయకత్వం వహించారు. వీరు మాట్లాడుతూ ు "ఆరోగ్యవంతమైన, పరిశుభ్రమైన భారత నిర్మాణంలో అవగాహన, ప్రవర్తనా మార్పు కీలక పాత్ర పోషిస్తాయి" అని పేర్కొన్నారు. డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి దృష్టి స్ఫూర్తితో, ఉపాసన కామినేని మార్గదర్శకత్వంలో అమలు అవుతున్న టోటల్ హెల్త్ ప్రోగ్రామ్ గ్రామీణ మరియు ఆదివాసీ సమాజాల్లో నిరోధక ఆరోగ్యం, పోషణ, విద్య, సుస్థిర జీవనోపాధి అంశాలలో సమగ్ర సేవలు అందిస్తూ, స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను బలోపేతం చేస్తోంది. ఈ వేడుకలో పాఠశాల విద్యార్థులు, సమాజ సభ్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొని చేతుల శుభ్రత ప్రాముఖ్యతను ప్రదర్శించారు. ఈ ఏడాది గ్లోబల్ థీమ్ "శుభ్రమైన చేతులు – ఆరోగ్యవంతమైన దేశం"గా కొనసాగింది. కార్యక్రమాన్ని ప్రేమానంద్ (డీ ఈ ఓ, అపోలో ఫౌండేషన్ టోటల్ హెల్త్) సమన్వయంతో డాక్టర్ అరుణ్ గంగాధరన్ (జనరల్ మేనేజర్), డాక్టర్ గాయత్రి, హరిత, భవానా, జ్యోత్స్న, జవీదు తదితరులు నిర్వహించారు. ఈ సందర్భంగా అడవి శాఖ ప్రధానాధికారి మేరు సింగ్, ఐఎఫ్ఎస్ (ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్), రోహిత్ గోపిడి (డీఎఫ్ఓ, నాగర్ కర్నూల్, తెలంగాణ) తమ సందేశాల ద్వారా పరిశుభ్రమైన వాతావరణం, ఆరోగ్యవంతమైన సమాజాల మధ్య ఉన్న అనుబంధాన్ని ప్రతిపాదించారు. గత దశాబ్ద కాలంగా డెట్టాల్ బనేగా స్వస్థ ఇండియా దేశవ్యాప్తంగా కోట్లాది మంది జీవితాల్లో పరిశుభ్రత, ఆరోగ్య అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతోంది. ఈ భాగస్వామ్యం ద్వారా, అపోలో ఫౌండేషన్ టోటల్ హెల్త్ మరియు రికిట్ కలిసి "శుభ్రమైన చేతులు –ఆరోగ్యవంతమైన దేశం" అనే లక్ష్యాన్ని మరింత బలోపేతం చేయాలని సంకల్పించాయి.






# ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ తరాలకు నాయకుడు నారా లోకేష్

**గూగుల్ రాకతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి రూ 1.33 పెట్టుబడులు పెట్టే గూగుల్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడంలో నారా లోకేష్ కృషి అభినందనీయం. ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్.**



**కుప్పం,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలిచిన నాయకుడు నారా లోకేష్ అని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు.యువతకు ఉపాధి కల్పించా లనే సంకల్పంతో ఒకవైపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరోవైపు మంత్రి నారా లోకేష్ అహర్ని శలు శ్రమించి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తున్నారు అన్నారు.కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ అధినేత నారా చంద్రబాబు నాయుడు నాడు మైక్రోసాఫ్ట్ ను అమెరికా నుండి హైదరాబాదు కి తీసుకొచ్చారు.నేడు విద్యా ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు గూగుల్ ని అమెరికా నుంచి విశాఖపట్నం తీసుకొచ్చి సువర్ణాచ్చరాలతో లిఖించిన చరిత్రను మళ్లీ తిరిగి రాశారన్నారు.గూగుల్ తో ఆంధ్రప్రదేశ్ చేసుకున్న ఒప్పందం చరిత్ర లో ఒక మైలురాయి ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ బాబుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. హైదరాబాద్లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో, అలా ఇప్పుడు గూగుల్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి గేమ్ చేంజర్ మారనుందన్నారు. అభివృద్ధి వికేంద్రీకణ్ణను మాటలకే పరిమితం చేయకుండా శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు.ఈ డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలు మెరుగుపడతాయి అన్నారు. దేశం మొత్తం గర్వించే సంస్థ రాష్ట్రానికి వస్తే దేశవ్యాప్తంగా అందరూ ప్రశంసిస్తుంటే వైసీపీ నేతలు స్వాగతించకుండా గూగుల్ క్లౌడ్ సంస్థకు భూములు ఇవ్వకుండా అడ్డుపడి ఆ సంస్థపై కూడా తప్పుడు ప్రచారం చేసేందుకు కుట్రలు చేయడం దుర్మార్గం చర్య అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, రాష్ట్ర ఏపీఐఐసి డైరెక్టర్ ప్రేమ్ కుమార్,కడ అడ్వైజర్ రాజకుమార్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కానిపాకం వెంకటేష్,మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, కొత్త పేట ఇంచార్జ్ అప్పు (ముఖేష్), ఆర్ ఆర్ రవి, కాణిపాకం దేవస్థానం డైరెక్టర్ వసంతమ్మ, కడ సభ్యురాలు సుగుణమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇర్ఫాన్ మరియు నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సదరం క్యాంపును సందర్శించిన ఆర్‌పిడబ్ల్యుడి జిల్లా కమిటీ సభ్యులు



**నగరి, మేజర్ న్యూస్:** నగరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు సదరం క్యాంపును జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సందర్శించిన వికలాంగుల హక్కుల చట్టం 2016 అమలు చిత్తూరు జిల్లా కమిటీ సభ్యులు కొణతం చంద్రశేఖర్, మురళిలు ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులు సదరం రీ అసెస్మెంట్ లో హెల్త్ మరియు వికలాంగుల పెన్షన్ దారులు పెన్షన్ మార్పు మరియు రద్దు నోటీసులను సచివాలయ సిబ్బంది ద్వారా జిల్లా వ్యాప్తంగా సుమారు 6,351 మంది అందుకోవడం జరిగిందని తెలిపారు. వీరిలో ఎక్కువ శాతం మంది అర్హులైనప్పటికీ డాక్టర్లు అనర్హులుగా గుర్తించారని, తిరిగి వారి అర్హతను నిర్ధారించుకోవడానికి ప్రభుత్వం రెండో సారి అప్పీల్ కు అవకాశం కల్పించిందని ఆ మేరకు జిల్లాలో పుంగనూరు, కుప్పం, పలమనేరు, చిత్తూరు మరయు నగరి ప్రభుత్వ హాస్పిటల్ నందు ఈ నెల 8వ తేదీ నుంచి అప్పీల్ రీ అసెస్మెంట్ ప్రారంభమైందని తెలిపారు. ప్రతి క్యాంపులో వారంలో మూడు రోజులు బుధ గురు శుక్రవారాలలో శారీరక దివ్యాంగులు 25, వినికిడి లోపం 25, అంధత్వం 20, మానసిక వైకల్యం 20 మంది చొప్పున హాజరయ్యేలా సంభంధిత ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సచివాలయ సిబ్బంది బాధ్యత వహించాలని ప్రభుత్వం సూచించింది. నగరి సదరం క్యాంపు నందు నోటీసులు అందుకున్న దివ్యాంగులు కొందరు వారికి కేటాయించిన తేదీల్లో హాజరు కాలేదని గుర్తించారు. అటువంటి వారి గురించి కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్తామని వారు చెప్పారు. సదరం క్యాంపుకు హాజరయ్యే దివ్యాంగుల కొరకు త్రాగు నీరు, మౌలిక సదుపాయాలు కల్పించారు. జిల్లా కమిటీ సభ్యుల వెంట హాస్పిటల్ సూపరింటెండెంట్ ప్రభావతి, నర్సింగ్ సూపరింటెండెంట్ రాజారత్నమ్మ, సీపీఓ ఎవి ప్రసాద్, డాక్టర్ల బృందం మరియు స్థానిక దివ్యాంగ సంఘాల నేతలు కేశవన్, వేలు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కార లక్ష్యంగా ముందడుగు..ఆర్డీవో



కార్వేటి నగరం (మేజర్ న్యూస్): పాలసముద్రం మండలంలోని వివిధ రెవెన్యూ సమస్యలపై ప్రజా సమస్యల వేదిక పి జి ఆర్ ఎస్ ద్వారా అందించిన ఫిర్యాదులపై అర్జీదారులతో సమస్యలను పూర్తిస్థాయిలో తీర్చే విధంగా రెవెన్యూ శాఖ ముందడుగు వేస్తున్నట్టు నగిరి సబ్ డివిజన్ ఆర్డీఓ అనుపమ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పి జి ఆర్ ఎస్ ఫిర్యాదులపై లబ్ధిదారులతో వారి సమస్యలను అడిగి వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అరుణకుమారి, ఎంపీడీవో సతీష్ రాజు, డిటి రిషి వర్మ, ఆర్ ఐ దేవి, వీఆర్వోలు పాల్గొన్నారు.

## అంగన్వాడీని పరిశీలించిన ప్రత్యేక అధికారుల బృందం



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలం, ఎం ఎం విలాసం పంచాయతీ,ఎన్ ఆర్ కండ్రిగ లోని అంగన్వాడి పాఠశాలను ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక అధికారి నీతి అయోగ్ డైరెక్టర్ ఎం డి జుబైర్ అలీ హష్మి, ప్రాజెక్ట్ డైరెక్టర్ డి వెంకటేశ్వరి, అంగన్వాడి కార్యకర్తలను అడిగి లబ్ధిదారుల వివరాలను పోషణ స్థితి పెరుగుదల పర్యవేక్షణ మొదలగు అంశాలను సంబంధించిన వివరాలను సేకరించారు. లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి అంగన్వాడి ద్వారా పొందే సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోషణ వాటికను, పాఠశాలలను రికార్డులను పరిశీలించి సిడిపిఓ శోభారాణి మరియు సూపర్వైజర్లు రోజారమణి, శకుంతల ను అభినందించారు.

## ఉన్నత లక్ష్యాలను చేరడానికి కష్టపడి విద్యను అభ్యసించాలి



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరంలో ఉన్న ఎస్ఎల్ఎన్ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఎస్ ఐ ఎన్ రమేష్ నాయక్ పాల్గొన్నారు. వీరు విద్యార్థులను ఉద్దేశించి సామాజిక మాధ్యమాలైన ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్ తదితర వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలని అన్నారు. ఉన్నత లక్ష్యాలను చేరడానికి కష్టపడి విద్యను అభ్యసించాలని సూచించారు. అలాగే పిల్లలకు మైనర్ డ్రైవింగ్ యొక్క నష్టాలను వివరించారు, పోక్సో చట్టం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గోవిందస్వామి, కళాశాల డైరెక్టర్ ఏ దిలీప్ కుమార్ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలని, క్రమశిక్షణతోనే ఉన్నత విద్యా లక్ష్యాలు నెరవేర్చుకోవచ్చని అన్నారు. కళాశాల డైరెక్టర్లు ధనంజయ రెడ్డి, వెంకటేష్ పురుషోత్తం, కళాశాల ప్రిన్సిపాల్ కిషోర్ ,వైస్ ప్రిన్సిపాల్ దుర్గాభవాని, లెక్చరర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కుప్పం ఇంజినీరింగ్ కాలేజీలో కలాం జయంతి వేడుకలు



**కుప్పం, మేజర్ న్యూస్:** భారత మాజీ రాష్ట్ర పతి, భారతరత్న అవార్డు గ్రహీత ఏపీజే అబ్దుల్‌కలాం జయంతి వేడుకలను కుప్పం ఇంజినీరింగ్ కాలేజీలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ వ్యవస్థాపక అధ్యక్షులుడా. బి.సి. నాగరాజ్, ప్రిన్సిపాల్ డా. ఎస్. సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ .ఎస్.భాస్కరన్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జె. మాధవన్, గంగాధర్, వివిధ విభాగాల విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు డా. కలాం జీవితంలో నుంచి ప్రేరణ తీసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని వారు ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు.

## విద్యార్థి దశలోనే నేరాలపై అప్రమత్తంగా ఉండాలి:సిఐ



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల ఫరిధిలో ఉన్న గోకుల కృష్ణ ఇంజినీరింగ్ కాలేజీలో ఫ్రెషర్స్ డే ను గోకుల క్రిష్ణ ఇంజీనీరింగ్ కాలేజి ఛైర్మన్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో బుదవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధి లు గా సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి క్రిష్ణ పాల్గొన్నారు. ముందుగా జ్యోతిని వెలిగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోకుల క్రిష్ణ కాలేజిలో చుదువు కొంటున్న విద్యార్థిని విధ్యార్థులు విద్యార్థి దశలోనే పలు నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మీ మీద ఆశలు పెట్టుకున్న తల్లి తండ్రులకు గౌరవంతో పాటు మంచి ఉద్యోగాలు సంపాదించు కుని మీ కుటుంబాలకు మీరు చదువుతున్న గోకుల క్రిష్ణ ఇంజినీరింగ్ కాలేజి యాజమాన్యానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలన్నారు. ముఖ్యంగా కాలేజీలో ర్యాగింగ్ , సైబర్ క్రైమ్స్, ఈ వి టీజింగ్, ట్రాఫిక్ రూల్స్ ను గూర్చి అవగాహన కల్పించారు. అదే విధంగా చదువుకునే వయస్సులో మత్తు పదార్థాలకు దూరంగా మీరు కష్టంతో కాకుండ ఇష్టంతో చదివి ఉన్నతమైన స్థానంలో ఉండాలన్నారు. మీ భవిషత్ మీ చేతుల్లోనే ఉందన్న విషయాన్ని మీరు గ్రహించాలి. కాలేజీ ఆకరణంలోకి ఎవరైన కొత్త వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం అందించానన్నారు. ఈ కార్య క్రమంలో 300 మంది విధ్యార్థిని, విద్యార్యులు, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్టి,సూపర్ సేవింగ్స్‌పై అవగాహన

**జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్**



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** రాష్ట్ర రవాణా శాఖ ఆదేశాల మేరకు జిల్లా యాజమాన్య సూచనల ప్రకారం సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమానికి సంబంధించిన ప్రచార కార్యాచరణ పథకాన్ని తిరుపతి జిల్లాలోని రవాణా శాఖ 16వ తేదీ నిర్వహించు ఈ కార్యక్రమంలో వాహన ర్యాలీలు వాహనాల ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటోమొబైల్ డీలర్లు, రవాణా సంస్థలు వాహన కొనుగో దారులు పాల్గొనాలని జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని రవాణా శాఖ అధికారులు నిర్వహించాలని జిల్లా రవాణా శాఖ అధికారి ఆదేశించారు.తిరుపతిలో జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో పలు రకాల వాహనాలతో తగ్గిన ధరల ప్రదర్శన తో వాహన ప్రదర్శన స్టాల్స్ కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించవలసిందిగా రవాణా శాఖ అధికారులకి ఆదేశాలు ఇచ్చామన్నారు. జీఎస్టీ తగ్గిన తర్వాత సవరించబడిన ధరలను ఆటో మొబైల్ డీలర్లు అందరూ ప్రదర్శించాలని తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు గమనించి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# చిత్తూరు అర్బన్ మండల సర్వే విధి నిర్వహణలో ఆణిముత్యం – కుశేంద్ర



**చిత్తూరు(అర్బన్), మేజర్‌న్యూస్:** చిత్తూరు అర్బన్ మండల సర్వే విధి నిర్వహణలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సర్వే అధికారి కుశేంద్ర పేరు ఇప్పుడు ప్రతి ఇంట్లో వినిపిస్తోంది. అనారోగ్యం పాలైన రోజుల్లో కూడా తన విధి పట్ల నిబద్ధత, ప్రజల పట్ల అంకితభావం ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ప్రజల సమస్యలు విన్న వెంటనే స్పందించడం, ఎన్ని అడ్డంకులు వచ్చినా పనిని పూర్తి చేయడమే ఆయన ధ్యేయం. చిత్తూరు అర్బన్ మండల పరిధిలో రికార్డు నవీకరణ, పాత సర్వే వివాదాల పరిష్కారం వంటి పనులు గత కొంతకాలంగా పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ఈ బాధ్యతలన్నీ ఒకే సర్వే అధికారిగా కుశేంద్ర భుజాలపై పడ్డాయి. ఇంతటి పని భారం ఉన్నప్పటికీ, ఆయన ఎప్పుడూ అలసిపోరు. అనారోగ్యంతో ఉన్నప్పటికీ, ప్రజలు ఇబ్బంది పడకూడదనే తపనతో కార్యాలయానికి హాజరవుతూ సర్వే పనులు కొనసాగిస్తున్నారు. స్థల వివాదాలు, భూమి సరిహద్దుల సమస్యలు, పాత సర్వేలో ఉన్న తేడాలు వంటి సమస్యలపై ప్రజలు ఫిర్యాదులు చేసినప్పుడు, కుశేంద్ర స్వయంగా ప్రదేశానికి వెళ్లి పరిశీలించి, ఆ సమస్యకు సరైన పరిష్కారం చూపిస్తున్నారు. "ప్రజల ఇబ్బందులే నాకు ప్రాధాన్యం. నా ఆరోగ్యం రెండోది" అని ఆయన పలుమార్లు సహచరులకు చెప్పిన మాటలు ఇప్పుడు అందరినీ స్ఫూర్తిపరుస్తున్నాయి. మండలంలో సర్వే విభాగంలో పని ఒత్తిడి తీవ్రంగా ఉంది. చిత్తూరు అర్బన్ మండలానికి ఒకే సర్వే అధికారి ఉండటంతో, ప్రతిరోజూ పది దశల ప్రాంతాల సమస్యలు ఆయన పరిధిలోకి వస్తున్నాయి. అయినా ఆయన ఓర్పుతో, నిశితంగా, క్రమపద్ధతిలో పనులు పూర్తి చేస్తున్నారు. ప్రజలు ఆయనను చూసి "మా సర్వే ఆఫీసర్ కంటే గొప్పవారు లేరు" అని గర్వంగా చెప్పుకుంటున్నారు. కుశేంద్రను చూసి సిబ్బంది కూడా స్ఫూర్తి పొందుతున్నారు. అనారోగ్యం కారణంగా ఆయనకు వైద్యులు విశ్రాంతి సూచించినప్పటికీ, ఆయన మాత్రం "ప్రజలు ఎదురుచూస్తున్నారు" అంటూ తిరిగి విధుల్లో చేరడం ఆయన ప్రజానిబద్ధతకు నిదర్శనం. పనిలో ఆయన క్రమశిక్షణ, విధేయత, తపన చూస్తే ఏ అధికారి అయినా గర్వపడతారు. స్థానిక ప్రజలు, రైతులు, భూస్వాములు చెప్పిన వివరాల ప్రకారం "కుశేంద్ర ప్రతి ఒక్కరికీ సమానంగా న్యాయం చేస్తున్నారు. ఎవరి మాట వినకుండా, పత్రాలు పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మాత్రమే నిర్ణయం తీసుకుంటారు. అలాంటి నిష్పాక్షిక అధికారి చాలా అరుదు" అని పలువురు పేర్కొన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో ఆయన హాజరయ్యే సమయానికి ప్రజలు క్యూలో నిలబడి తమ సమస్యలు చెప్పేందుకు ఎదురు చూస్తారు. ఎవరి సమస్య అయినా, ఎంత చిన్నదైనా, ఆయన శ్రద్ధగా వింటారు. పని చేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరినీ గౌరవంగా మాట్లాడతారు. ఈ కారణంగానే ఆయన పేరు చిత్తూరు అర్బన్ మండలంలో విశ్వాసానికి ప్రతీకగా మారింది. అయితే, ఆయన ఎదుర్కొంటున్న సమస్య కూడా చిన్నది కాదు. చిత్తూరు మండలంలో సర్వే పనులు పెరిగిన నేపథ్యంలో, మరో సర్వే అధికారిని నియమించాలన్న విజ్ఞప్తి ఆయన పలుమార్లు ఉన్నతాధికారులకు పంపించినప్పటికీ, ఇప్పటి వరకు ఎలాంటి స్పందన రాలేదు. అయినప్పటికీ ఆయన నిరుత్సాహ పడకుండా తన బాధ్యతను కొనసాగిస్తున్నారు. "ప్రజలకు ఇబ్బంది కలగకూడదు" అనే ఆలోచనే ఆయనను ముందుకు నడిపిస్తోంది. సహచరులు చెబుతున్నట్టు "ఆయన పని చేసే తీరు ప్రత్యేకం. ప్రతి రికార్డును తనిఖీ చేసి, తుది నిర్ణయం తీసుకునే ముందు అన్ని వివరాలను పరిశీలిస్తారు. అంత క్రమశిక్షణతో పనిచేసే అధికారి చాలా అరుదు" అని ప్రశంసించారు. ఆయన సేవా తపన, ప్రజా పట్ల నిబద్ధత చిత్తూరు మండల అధికారులకు ఆదర్శంగా నిలిచింది. ప్రజా సేవలో ఉన్న ఆంతర్యం ఆయనలో కనిపిస్తోంది. చిత్తూరు అర్బన్ మండలంలో భూసర్వే వ్యవస్థ పునరుద్ధరణలో కుశేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారనే విషయం అందరికీ తెలిసిందే. తన పనిలో అంకితభావం, ప్రజా సమస్యల పట్ల మమకారం, విధి నిబద్ధత ఇవన్నీ కలగలిపి కుశేంద్రను "చిత్తూరు మండల సర్వే ఆణిముత్యం"గా నిలిపాయి. ప్రజలు, రైతులు, సహచరులు, అధికారులు అందరూ ఒకే మాట చెబుతున్నారు. "ఇలాంటి అధికారులే ప్రజల విశ్వాసాన్ని నిలబెడతారు.

## రైల్వే ట్రాక్ ప్రక్కన వృద్ధుని మృతదేహం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరి రైల్వే స్టేషన్ సమీపంలో రైలు పట్టాల సమీపంలో ఒక గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహాన్ని చిత్తూరుఆర్పిఎఫ్ పోలీసులు కనుగొన్నారు. మృతుడి వయసు 65నుంచి 70 సంవత్సరాలు లోపు ఉండవచ్చని పోలీసులు ఒక ప్రకటన తెలిపారు. తెలుపు రంగు షర్టు ధరించి ఉన్నాడని చిత్తూరు ఆర్పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు.



## సేంద్రియ ఎరువులు తయారీ పరిశీలన

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేంద్రియ ఎరువుల తయారీ కేంద్రాన్ని ఆంధ్ర ప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ ఆర్ కృష్ణయ్య బుధవారం పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా శ్రీకాళహస్తీశ్వరాలయం పరిసరా నుంచి నిలబడివ్యర్థాలను ఇక్కడ సేంద్రియ ఎరువుగా తయారు చేతున్నారు. ఈ కేంద్రాన్ని పరిశీలించిన కృష్ణయ్య ఆలయ అధికా రులకు పలు సూచనలు చేశారు. అంతకుముందు కుటుంబ సభ్యులతో కలిసి శ్రీకాళహస్తీ శ్వరాలయానికి విచ్చేసిన ఆయనకు అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ మండపంలో వేద పండితుల ఆశీర్వచనం అందజేశారు. ఆయన వెంట ఆలయ కార్య నిర్వహణ అధికారి బాపిరెడ్డి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కృష్ణారెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి, ఏఈఓలు మోహన్, విద్యాసాగర్ రెడ్డి ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి ఏపీఆర్ఓ రవి పాల్గొన్నారు.



## కల్తీ మద్యం నిర్మూలణకు ఏపీ సురక్ష యాప్

**నాయుడుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ అరుణ కుమారి**

**నాయుడు పేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేటలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఎక్సైజ్ సీఐ ఈ అరుణ కుమారి మీడియా సమావేశం నిర్వహించారు. ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ కల్తీ మద్యం నిర్మూలించుటలో భాగంగా ప్రభుత్వం ద్వారా విడుదల చేసిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌ను నాయుడుపేట ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నాయుడుపేట, ఓజీలి, పెళ్లకూరు మండలాలలోని అన్నీ మద్యం దుకాణా లలో విక్రయలు నిర్వహించుచున్న లైసెన్స్ దారులకు నౌకరునామాదారులకు యాప్‌ను ఇన్స్టాల్ చేయడం జరిగిందన్నారు. ప్రతీ మద్యం సీసాను యాప్ ద్వారా స్కాన్ చేసి తర్వాత మాత్రామే విక్రయదారులకు మద్యం సీసాల విక్రయాలు చేయవలెనని ఆదేశించినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఎవరైనా నకిలీ మద్యం సీసాలు కలిగియున్నా అమ్మినా వారిపై చట్టపరముగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో పెరుగుతున్న ఆదరణ

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** భారత దేశ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి మరియు డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆదేశాలు మేరకు ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమం ఏర్పేడు మండలం, పల్లంపేట గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రాను రాను ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమానికి ప్రజల్లో విశేష స్పందన లభిస్తుందని రానున్న రోజులు కాంగ్రెస్ పార్టీవేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు జనార్ధన రెడ్డి, శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోని, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, చరణ్, నాగరాజు పాల్గొన్నారు.





## పాడి పరిశ్రమకు మరిన్ని ప్రోత్సాహకాలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** పాడిపరిశ్రమను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తోందని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం పేర్కొన్నారు. కుప్పం మండల పరిధిలోని గిడ్డెగానిపెంటలో పశు సంవర్ధక శాఖ, పశు గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా పాడి రైతుల కోసం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కుప్పం పాడి రైతులును ఆదుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ధనశేఖర్, దివాకర్ పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్‌లో పాల్గొననున్న చల్లా

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి గురువారం పుంగనూరు పట్టణంలో ఏర్పాటు చేసిన సూపర్ జిఎస్టి, సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొనను న్నట్లు పార్టీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడప్ప సర్కిల్ నుండి ఎన్టీఆర్ సర్కుల వరకు ఉదయం 9:30లకు ర్యాలీ నిర్వహిస్తారని, మండలంలోని టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## సుబ్రమణ్య స్వామి ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్క సహకరించాలి

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరంలో వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆలయ కమిటీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్ అన్నారు. సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం నందు నూతన ఆలయ కమిటీ వారి పాలకమండలి ప్రధమ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అజెండా, ఆలయ అభివృద్ధికి కావలసిన వివిధ అవసరాలను గుర్తించడం వాటిని సాకారం చేసుకోవడానికి కావలసిన ప్రణాళికను సిద్ధం చేసుకోవడం జరిగింది. స్వామి వారి నిత్య కైకర్యాలకు సంబంధించిన ఆలయ దర్శన సమయాలను, అభిషేక సమయాలను నిర్ణయించడం అయినది. ఇక మీదట భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు అందించడం మరియు ఆలయాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే ఈ పాలకమండలి ప్రధాన ఉద్దేశంగా నిర్ణయించడమైనది. ప్రత్యేకంగా మంగళవారం స్వామివారి పూజకు మరియు షష్టి, కృతిక రోజుల్లో స్వామివారి పూజకు విశేషమైన ప్రాశస్తం ఉన్నది. కావున ఆసక్తి ఉన్నవారు ఆ రోజులలో స్వామివారికి ఉభయ దాతలుగా ఏర్పడి స్వామివారి సేవ చేసుకునే అవకాశాన్ని పొందాలనే ఆలోచన ఉన్నవారు, ఈ విధంగా మీ యొక్క సహాయ సహకారాలు ఆలయాభివృద్ధికి అందించాలని పాలకమండలి, భక్తులకు ఆహ్వానం ఇచ్చారు. ఈవో శ్రీ కృష్ణ నాయక్, సభ్యులు సెల్వి, తులసి, అమరావతి,గోవింద స్వామి, రాధాకృష్ణ యాదవ్, వినయ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

